## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు



16వ పేజీలో...


# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 11, ఆగస్టు 2023 | 16 పేజీలు


వివరాలు 2 లో..

# గృహలక్ష్మికి తప్పని తిప్పలు

- కిక్కిరిసిన మీసేవా కేంద్రాలు
- వేలు దండుకుంటున్న దళారులు
- గడువు పెంచాలంటున్న మహిళలు



2 లో..

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకం మహిళలకు వరంగా మారిన ఆ పథకం కింద ఇల్లు దక్కించుకోవాలంటే మహిళలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 12 వరకు అనగా రెండు మాత్రమే మిగిలి ఉండడంతో మీసేవా కేంద్రాలకు పరుగులు తీస్తున్నారు. ఈ పథకం కింద సొంత స్థలంలో ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయలు ప్రభుత్వం ఆర్థికసాయం అందజేస్తుంది.

## కరీంనగర్‌లో ఎన్ఐఏ సోదాల
# కలకలం



**కరీంనగర్, ప్రభాతవార్త :** కరీంనగర్‌లో ఎన్ఐఏ సోదాలు కలకలం సృష్టిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఉగ్రలింకులు సద్దుమణిగిపోయిందనుకుంటున్న తరుణంలో మరోఆరి ఉగ్రలింకులు బయటపడుతుండడంతో తీవ్ర ఆందోళన నెలకొంటుంది. కేంద్ర ప్రభుత్వం నిషేధించిన పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ) కార్యకలాపాలు కూడా కరీంనగర్‌లో బయటపడ్డాయి. తాజాగా ఆరు నెలల క్రితమే మస్కట్ వెళ్ళి జీవిస్తున్న అశోక్‌నగర్ వాసి తఫ్రీజ్‌ఖాన్ ఇంట్లో ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించారు.

2 లో..

2 లో..

## మహిళలకు అండగా రామగుండం పోలీస్ కమీషనరేట్ భరోసా

- ప్రయాణికుల, మహిళల భద్రత కోసం అభయ అప్లికేషన్
- రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ
- వెయ్యి ఆటోలకు క్యూఆర్ కోడ్, యూనిక్ నెంబర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మీ అందరి భద్రతే... మా లక్ష్యమని, మహిళలకు అండగా రామగుండం కమీషనరేట్ పోలీస్ భరోసాగా ఉంటుందని పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ అన్నారు.



2లో...

## విఆర్ఏలు బాధ్యతగా పనిచేయాలి

- 442 మంది విఆర్ఏలకు వివిధ శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగ నియమక ఉత్తర్వులు
- 107 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు క్రమబద్ధీకరణ ఉత్తర్వులు జారీ
- బడుగు, బలహీన వర్గాలకు సముచిత న్యాయం అందించిన సీఎంకు కృతజ్ఞతలు
- రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ ప్రభాతవార్త :** విద్యార్హతల ఆధారంగా వివిధ శాఖలకు కేటాయించిన గ్రామ రెవెన్యూ సహాయకులు(వీఆర్ఏ) పేదలకు న్యాయం జరిగేలా బాధ్యతయుతంగా విధులను నిర్వర్తించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో 442 మంది విఆర్ఏలకు వివిధ శాఖల యందు ప్రభుత్వ ఉద్యోగులుగా నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని నియామక ఉత్తర్వులను అందజేశారు.

# విఆర్ఏలు బాధ్యతగా పనిచేయాలి

మొదటి పేజి తురువాయి..



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నిన్నటి వరకు జిల్లాలోని గ్రామాలలో గ్రామ రెవెన్యూ సహాయకులు(విఆర్ఏ)గా విధులు నిర్వహించిన 442 మంది విఆర్ఏలను ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 81 ద్వారా వారి విద్యార్హతల ఆధారంగా వివిధ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్ ఆఫీసు సబార్డినేట్, హెల్పర్‌లు, వార్డు మెంబర్లుగా ప్రభుత్వం నియమిస్తూ చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకుందని, దీనితో విఆర్ఏల గౌరవం పెరగడంతో సార్ అని పిలిపించుకునే స్థితికి సీఎం కేసీఆర్ చేర్చారన్నారు. విఆర్ఏ వ్యవస్థను శాశ్వతంగా రద్దు చేసి వారివారి విద్యార్హతల ఆధారంగా వివిధ శాఖల్లో ఉద్యోగాల్లో నియమించడం జరిగిందన్నారు. నిన్నటి వరకు రూ.11వేల వేతనం పొందిన విఆర్ఏలు ఇకపై ప్రభుత్వ ఉద్యోగులుగా వారి పోస్టు ప్రకారం పిఆర్సి పే స్కేల్ ఆధారంగా వేతనం పొందనున్నారన్నారు. బడుగు బలహీన వర్గాలుగా ఉన్న విఆర్ఏలకు సముచిత న్యాయం చేసి బంగారు భవిష్యత్తు అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఈ సందర్భంగా మంత్రి కృతజ్ఞతాభివంధనలు తెలియజేశారు. గతంలో ఏ గ్రామంలో పనిచేశారో తిరిగి అదే గ్రామంలో సేవలు అందించేలా రెవెన్యూ శాఖలో 155 మందిని జూనియర్ అసిస్టెంట్, వాచ్‌మెన్, ఆఫీస్ సబార్డినేట్, రికార్డు అసిస్టెంట్‌లుగా, మెడికల్ ఎడ్యుకేషన్‌లో ఇద్దరికి రికార్డు అసిస్టెంట్‌లుగా, మిషన్ భగీరథలో 71 మందిని హెల్పర్‌లుగా, ఇరిగేషన్‌లో 125 మందిని లస్కర్‌లు, హెల్పర్‌లుగా,



మున్సిపల్‌లో వార్డు ఆఫీసర్‌లుగా 74 మంది విధులు కేటాయించే అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. మరో 15 మందిని విద్యార్హతల ప్రకారం ఇతర జిల్లాలకు కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వ శాఖల్లో నియమితులైన వారు తమ సర్వీసు పదిమందికి ఉపయోగపడేలా, న్యాయాన్ని సహాయ సహకారాలను అందించి ప్రజల మన్నలను పొందాలని, భవిష్యత్తులో పదోన్నతులు పొంది అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. ఇతర జిల్లాకు కేటాయించిన వారు మొదటగా అక్కడకు వెళ్లి జాయిన్ కావాలని, ఆ తరువాత వారిని ఇదే జిల్లాకు తెప్పించుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వివిధ శాఖల్లో నియమితులైన విఆర్ఏలకు నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులుగా 4 సంవత్సరాల సర్వీసు కాలం పూర్తి చేసుకున్న వారికి క్రమబద్ధీకరణ ఉత్తర్వులను అందజేశారు.

**అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి మాట్లాడుతూ..** సిసిఎల్ఏలో పనిచేసినప్పుడు విఆర్ఏలను వివిధ శాఖల కేటాయింపుల కొరకు కూడా పనిచేశానని, వీఆర్ఏలకు పదవి విరమణ కాలం అంటు లేకపోవడంతో వీరందరిని వివిధ శాఖలకు కేటియించడం కొరకు ఎన్నో సర్వీస్ రూల్స్‌లో ఇబ్బందులు తలెత్తాయని, కాని రాష్ట్ర ముఖ్యమంత్రి విఆర్ఎలకు సర్వీసు రూల్స్ ప్రకారం ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేశారన్నారు. 61 సంవత్సరాల లోపు ఉన్న 442 మందికి ఇప్పుడు వివిధ శాఖలకు కేటాయించడం జరుగుతుందని, 61 సంవత్సరాలు పూర్తిచేసుకున్న 107 వీఆర్ఏల కొరకు ఆదేశాలు రానున్నాయని, త్వరలోనే వారికి కూడా విద్యార్హతల ఆధారంగా ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, నగర మేయర్ వై.సునీల్‌రావు, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, కొత్తపల్లి మున్సిపల్ చైర్పర్సన్ రుద్రరాజు, కార్పొరేటర్ తోట రాములు, డిపిఓ వీరబుచ్చయ్య, ఏఓ సుధాకర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఎన్ఐఏ సోదాల కలకలం

మొదటి పేజి తురువాయి..

గతంలో పీఎఫ్ఐ ఇంచార్జ్‌గా వ్యవహరించిన తఫ్రీజ్‌ఖాన్ ఇంట్లో అధికారులు కొన్ని డాక్యుమెంట్‌లు, బ్యాంకు ఖాతాలతో పాటు ఇంటి నెంబర్‌లకు,కుటుంబసభ్యులకు సంబంధించిన వివరాలను సేకరించినట్టుగా సమాచారం. తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో కరీంనగర్‌లోని తఫ్రీజు ఇంటికి చేరుకున్న పోలీసు అధికారులు ఉదయం 8.30 గంటల వరకు అక్కడే ఉండడం గమనార్హం. ఈ సందర్భంగా కరీంనగర్ ఏసీపీ నరేందర్‌తో కూడా ప్రత్యేకంగా మాట్లాడడం ప్రాధాన్యత సంతరించుకుంది. ముందస్తుగానే స్థానిక పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చిన ఎన్ఐఏ ఆఫీసర్‌లు బందోబస్తు నడుమ సోదాలు చేపట్టారు. ఇంటి ఆవరణలోని ఎవ్వరిని కూడా అనుమతించకుండా తనిఖీలు చేపట్టారు. తఫ్రీజ్ కాంటాక్టుల్లో ఎవరెవ్వరూ ఉన్నారు ..? వారి నేపథ్యం ఏంటి అన్న కోణంలో కూడా ఆరా తీసేందుకు వీరు రంగంలోకి దిగినట్టుగా భావిస్తున్నారు. పీఎఫ్ఐతో జరిగిన ఆర్థిక లావాదేవీలతో పాటు ఆయన ఏ క్యాడర్ లీడర్‌తో టచ్‌లో ఉండేవాడు ..? ప్రత్యేకంగా శిక్షణ కోసం వెళ్లాడా ..? మస్కట్‌లో ఆయన చేస్తున్న కార్యకలాపాలు తదితర అంశాలపై వివరాలు సేకరించే పనిలో నిమగ్నం అయినట్టుగా తెలుస్తుంది. పీఎఫ్ఐ



మూలాలను సమూలంగా క్లోజ్ చేయడంతో పాటు ఈ సంస్థలను ఏర్పాటు చేసే అవకాశాలు కూడా ఉన్నాయని పీఎఫ్ఐతో అనుబంధం ఉన్నవారిపై నిఘా కట్టుదిట్టం చేస్తున్నట్లు సమాచారం.

# మహిళలకు అండగా రామగుండం పోలీస్ కమీషనరేట్ భరోసా

మొదటి పేజి తురువాయి..

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా, ముఖ్యంగా మహిళల రక్షణకై రామగుండం కమీషనరేట్ పోలీసు శాఖ కమీషనరేట్ కార్యాలయం ఆవరణలో మహిళలకు అత్యవసర సమయాల్లో, రాత్రి, పగటి పూట ప్రయాణాల్లో, ఆటోలు, క్యాబుల్లో ప్రయాణించే వారి భద్రతకు భరోసా కల్పించేందుకు ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ మీ భద్రత మా లక్ష్యం అనే నినాదంతో అభయ (సేఫ్ ఆటో) ముబైల్ అప్లికేషన్‌ను సిపి రెమా రాజేశ్వరీ పోలీసు అధికారులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామగుండం కమీషనరేట్ పరిధి పారిశ్రామిక ప్రాంతం రోజు రోజుకు అభివృద్ధి చెందుతూ, కొత్త కొత్త కళాశాలలు, స్కూల్స్, పరిశ్రమలు, కంపెనీల ఏర్పాటుతో జనాభా సంఖ్య పెరుగుతూ నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం ఎక్కువ మంది మహిళలు, ఉద్యోగం చేసేవారు, గృహిణులు తమ తమ అవసరాలను, పనుల కోసం ఎక్కువగా ఆటోలో ప్రయాణం చేస్తుందని, వారి భద్రత కోసమే ఈ అప్లికేషన్‌ను ప్రారంభిచడం జరిగిందని అన్నారు. కమీషనరేట్ పరిధి ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు సురక్షితంగా, పూర్తి రక్షణతో ప్రయాణించేందుకు ఈ యాప్‌ను ఆవిష్కరించడం జరిగిందని, ఆపద సమయంలో అభయ్ యాప్‌ను సద్వినియోగం చేసుకొని జరిగే ప్రమాదాలు నివారించవచ్చని, ప్రయాణ సమయాల్లో ఆకతాయిగా వ్యవహరించే డ్రైవర్ల ఆటకట్టించేందుకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో వాహనాలకు



క్యూఆర్‌తో కూడిన యూనిక్ నెంబర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆటోలకు క్యూఆర్ కోడ్‌తో మహిళల భద్రతకు భరోసా కలుగుతుందని సిపి తెలిపారు. క్యూఆర్ కోడ్, యూనిక్ నెంబర్ ఇవ్వడం వలన ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గౌక్వాడ్, మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్, అడిషనల్ డిసిపి ఎఆర్ రియాజ్ హుల్ హాక్, గోదావరిఖని ఎసిపి తులా శ్రీనివాస రావు, మంచిర్యాల ఎసిపి తిరుపతి రెడ్డి, జైపూర్ ఎసిపి మోహన్, బెల్లంపల్లి ఎసిపి సదయ్య, స్పెషల్ బ్రాంచి ఎసిపి వెంకటేశ్వర్లు, టాస్క్‌ఫోర్స్ సిఎస్‌సిపి మల్లా రెడ్డి, ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, ఈవో నాగమణి, ఎఆర్ ఎసిపిలు సుందర్ రావు, మల్లికార్జున్, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, సిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# గృహలక్ష్మికి తప్పని తిప్పలు

మొదటి పేజి తురువాయి..

మహిళ పేరు మీద బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు ఇస్తామని మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ప్రభుత్వం ఈ నెల 12 వరకే అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొనడంతో ఆదాయం సర్టిపికెట్ల కోసం మీసేవా కేంద్రాలకు మహిళలు పెద్ద సంఖ్యలో బారులుతీరుతున్నారు. ఈ స్కీం కింద ఆర్థిక సహాయం గడువు తక్కువగా ఉండడంతో 12వ తారీకు లోపు ఇన్‌కమ్ సర్టిఫికెట్ పొందడం కోసం నానా ఆగచాట్లు పడుతున్నారు. గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర రూపాయలు వార్షిక ఆదాయం పట్టణాల్లో అయితే రెండు లక్షల రూపాయల వార్షిక ఆదాయం కలిగి ఉండాలని షరతు విధించింది. దీని ప్రకారం మహిళలు ఆదాయం సర్టిఫికెట్ పొందాల్సి ఉంది. ఇప్పటి వరకు చాలా పథకాలకు మహిళలకు ఇన్‌కమ్ సర్టిఫికెట్ తీసుకోవాల్సిన అవసరం రాలేదు. కానీ ఈ పథకానికి ఇన్‌కమ్ సర్టిపికెట్ అవసరం కావడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. ఇన్‌కమ్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి రెండు రోజులు మాత్రమే గడువు ఉండడంతో అంత తక్కువ సమయంలో ఇన్‌కమ్ సర్టిపికెట్ తీసుకోవడం మహిళలకు కొత్త చిక్కులు తెచ్చి పెడుతుంది. దీంతో తప్పని పరిస్థితుల్లో మహిళలు దళారులను ఆశ్రయిస్తున్నారు. సర్టిఫికెట్ పొందిన మహిళలు ఇంటి స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లు అది సొంత స్థలమేనని ధృవీకరించేలా ఓటర్ గుర్తింపు కార్డు, ఇంటి పన్ను రశీదు,కరెంట్ బిల్లు, రసీదు, రేషన్‌కార్డు, బ్యాంకు అకౌంట్ తదితర వివరాలను దరఖాస్తు ఫామ్‌తో జత చేయాల్సి ఉంది. ఇవన్నీ చేసుకోవాలంటే వారం రోజులైన పడుతుందని మహిళలు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి కనీసం వారం రోజులైనా గడువు పెంచాలని మహిళలు కోరుతున్నారు.

# అభివద్ధి చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలి

## మానకొండూర్‌లో 50పడకల ఆసుపత్రి మంజూరు

## జడ్పీటీసీ శేఖర్‌గౌడ్

**మానకొండూర్, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలను చూసి ప్రతిపక్షాలకు మింగుడుపట్టడం లేదని మానకొండూర్ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్ అన్నారు. గురువారం మానకొండూర్ కు 50పడకల అసుపత్రి రూ.17కోట్ల 50లక్షల నిధులు మంజూరు చేసినందుకు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తంచేస్తూ పల్లెమీద బస్టాండ్ వద్ద టపాకాయలు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు గడిచిన అభివృద్ధి నేర్చుకోలేదని, 9ఏళ్ల ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాలనలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ప్రతిపక్ష పార్టీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనం చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మానకొండూర్‌కు 50పడకల ఆసుపత్రి మంజూరు చేయాలని సభా దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు శవరాజకీయాలు మానకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రతిక్షణం పాటుపడుతున్న మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మూడవసారిగా గెలిపించుకోవాలని కోరారు. మానకొండూర్ 50పడకల ఆసుపత్రి మంజూరుకు కృషిచేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఆరోగ్యవైద్యశాఖ మంత్రి హరీష్‌రావు, మంత్రి గంగుల కమలాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు మండల బిఆర్ఎస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, రామంచ గోపాల్‌రెడ్డి, పిట్టల మధు, శ్యాంసోన్, రకాల శ్రీనివాస్‌గౌడ్, పార్నంది కిషన్, పురం అనిల్, ఎడ్ల సతీష్, రామగిరి ఆంజనేయులు, అమరులఖాన్, రుద్రవరం శ్రీనివాస్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# దేశానికి స్వాతంత్ర్యం తెచ్చించి... తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ

ఓదెల, ప్రభాత వార్త:



దేశానికి స్వాతంత్ర్యం తెచ్చించి... తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి తెలిపారు. ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాల్వ శ్రీరాంపూర్, ఓదెల మండల కేంద్రాలలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసింది ఏమి లేదని చెప్పడం సరైంది కాదని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది అమ్మ సోనియా గాంధీ అని అన్నారు. వైయస్సార్ సిఎం అయిన తర్వాత రైతులకు ఏకకాలంలో రైతు రుణమాఫీ, రైతులకు ఉచిత విద్యుత్, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరకు అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించింది. కాంగ్రెస్ పార్టీ అదే విధంగా ఆరోగ్యం విషయానికి వస్తే ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, 102 మొదలగు అంబులెన్స్ లను తీసుకువచ్చిందని, విద్యార్థులకు ఫీజు రియింబర్స్, మెడికల్ కాలేజీలు మొదలగు ఇంజనీరింగ్ కాలేజీలకు పర్మిషన్లు ఇచ్చిందన్నారు.పేదలకు అంత్యోదయ 35 కిలోల కార్డులను, పింఛన్ల విషయానికొస్తే ఆనాడు 200 రూపాయలు ఇచ్చుకుంటూ రేషన్ షాపులలో నిత్యావసర సరుకులు కూడా ప్రతి తెల్ల రేషన్ కార్డులు ఉన్నవారికి ఇచ్చేది ఇప్పుడు పింఛన్ 2000 రూపాయలు ఇచ్చిన కూడా వారికి ఎలాంటి ఫలితం లేదన్నారు.ఈ మధ్య కాలంలో రేవంత్ రెడ్డి సమక్షంలో ఓదెల మండలం నుండి ఐదుగురు ఉప సర్పంచులు, వివిధ గ్రామాల నుండి మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరాలని, రానున్న రోజులలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్నారు. మాయ మాటలతో ప్రజలను నమ్మించే పనిలో ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి ఉన్నారని దీనిని ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరని రానున్న రోజులలో వారికి గుణపాఠం తప్పదని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఎంపిటిసి రాగిడి రవీందర్ రెడ్డి, పడాల రాజు, సింగిల్ విండో డైరెక్టర్లు ఆళ్ళ సుమన్ రెడ్డి, బొంగోని శ్రీనివాస్ గౌడ్, కోట సరోత్తమ రెడ్డి, చిత్తం కుమారస్వామి, పోత్కపల్లి ఉప సర్పంచ్ వంగ శ్రీనివాస్, చాలగుండా ఉప సర్పంచ్ రంగు శంకర్, కాంగ్రెస్ యూత్ నాయకులు కంకణాల భాస్కర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు చిట్ల రాము, నాయకులు తుమ్మ దామోదర్, ప్రభాకర్, ఆశోక్, ప్రశాంత్, రాచర్ల రాకేష్, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు రౌతు మనోజ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# అవ్వ ఆశీర్వదించి అసెంబ్లీకి పంపు

**మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



అవ్వ ఆశీర్వదించి అసెంబ్లీకి పంపు అంటూ టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు కోరారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ, పల్లె పల్లెకు విజ్జన్న నినాదంతో ఆయన గురువారం పెద్దపల్లి మండలంలోని కనగర్తి గ్రామంలో పాదయాత్ర చేశారు. ప్రజల కష్టాలను తెలుసుకుంటూ బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాల నిరంకుశ పాలన వైఖరిని ఖండిస్తూ, పేద ప్రజలతో మమేకమై సాగుతూ గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పల్లె పల్లెకు విజ్జన్న యాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మీకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు రాకుండా ఉంటాయని,కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలందరికీ అండగా నిలిచి గొప్ప సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ప్రజలకు హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి పెద్దపల్లి నియోజక వర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమని ఈ సందర్భంగా మండిపడ్డారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అన్ని వర్గాలకు అండగా ఉంటానని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని తెలిపారు. 500 రూపాయలకే వంట గ్యాస్ లభిస్తుందని, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ఎంపిటిసి ఎడెల్లి శంకర్, తిరుపతి, కుమార్, పోచన్న, స్వామి, తిరుపతి, గంగుల వెంకటేష్, బండ శ్రీనివాస్, గన్నమనని తిరుపతి రావు, యువకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన గురువారం సాయంత్రం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని కోళ్లమద్ది గ్రామానికి చెందిన చాత్రబోయిన రాజు (47) రైతు వ్యవసాయ భూమిలోని పంట పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లి ప్రమాధవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృత్యువాతకు గురయ్యాడు. మోటర్ నడువకపోవడంతో మోటర్ నుండి స్టార్టర్‌కు సప్లయి జరిగే విద్యుత్ పరిశీలించే క్రమంలో ప్రమాధవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందారు. మృతునికి భార్య లక్ష్మి కుమారుడు, కుమార్తె కల్గిఉన్నారు. శవ పంచనామ నిర్వహించి శవాన్ని పోస్టుమార్టంకై సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ కేషవరావు ఈ సందర్భంగా కోరారు.

# 42వ డివిజన్‌లో గడప గడపకు కాంగ్రెస్

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:



గత రెండు నెలలుగా నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం కొనసాగుతోంది. కాంగ్రెస్ పథకాలను కరపత్రాల ద్వారా ప్రజలలోకి తీసుకెళ్తూ సమస్యలను తెలుసుకుంటూ ఇంటింటికి నగర కాంగ్రెస్ అధ్యకుడు కోమటిరెడ్డి తో పాటు నగర కాంగ్రెస్ నాయకులు వెళ్తున్నారు. అందులో భాగంగా గురువారం నలభై రెండవ డివిజన్ లో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్యాస్ సిలిండర్ రూ.500 ఇస్తామని సంవత్సరంలోపే రెండు లకల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని అసార పెన్షన్ నాలుగు ఇస్తామని తెలియజేస్తూ యూత్ డిక్లరేషన్ రైతు డిక్లరేషన్ ను ప్రజలలోకి తీసుకెళ్తామని అన్నారు. ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలే కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ భాధ్యులు కుమ్మరి ఆంజనేయులు, మెగరాజు సాయిరాం, ఇరుగురాల అనిల్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం విలాస్ రెడ్డి, జీడి రమేష్, దండి రవీందర్, షభానామహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మిద్దె రాములు జయంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.

ఒగ్గు కథా పితామహుడు మిద్దె రాములు 81వ జయంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిద్దె రాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రాధానోపాధ్యాయులు వికృర్తి లక్ష్మినారాయణ మాట్లాడుతూ ఒగ్గు కథ అంటే మిద్దె రాములు, మిద్దె రాములు అంటేనే ఒగ్గు కథ. ఆయన గజ్జె కట్టి ఆడితే యావత్ తెలంగాణ ఉర్రూతలూగిందని, ఆ పల్లె పదాల పాటగాడి గొంతు గట్ల మీదుగా సాగి పంట పొలాలను స్పృశించేదని, తంగేడు పూలు తలలూపుతూ స్వాగతం పలికితే, పల్లెలు, తండాలు పరవశించే పోయావని, ఒగ్గు కథ మూలవాసంగా నిలిచచి మిద్దె రాములు నేటి తరం కళాకారులకు చరిత్రగా మిగిలారని, అక్షర జ్ఞానం లేకున్న... ఆశు కవిగా ఆయన తరతరాలకు చెరగని సంస్కృతిక సంపదగా నిలిచిపోయారని అన్నారు. గ్రామీణ ఒగ్గు కథకు అంతర్జాతీయ కీర్తిని అర్జించి పెట్టిన జానపద వైతాళికుడు మిద్దె రాములు అని, 1942లో కరీంనగర్ జిల్లా వేములవాడ మండలం హనుమాజీపేట గ్రామంలో జన్మించిన మిద్దె రాములు చిన్న నాటి నుంచే ఒగ్గు కథపై మమకారం పెంచుకొని స్వయం కృషితో ఆప్రక్రియను ఆకలింపు చేసుకొని ప్రదర్శనలు ఇచ్చే వారని, సామాన్య గీత కార్మిక కుటుంబంలో పుట్టిన రాములు దేశ వ్యాప్తంగా ప్రదర్శనలు ఇవ్వడమే గాక విదేశాల్లో కూడా తన ప్రతిభ చాటుకున్నారని, నాలుగు దశాబ్దాల పాటు సాగిన రాములు ఒగ్గు కథా ప్రయాణం పల్లె పదాలే ఇతివృత్తంగాసాగిందని, తెలంగాణ వాడుక బాషలో ఆయన చెప్పిన ఎల్లమ్మ, పుల్లమ్మ సారంగధర, ఐదు మల్లెపూలు, గంగా గౌరీ సంవాదం లాంటి కథలు సామాన్య ప్రజానీకానికి సులభంగా అర్థమయ్యే రీతిలో సాగేవని, కథ మధ్యలో జాన పద గేయాన్ని ఆలపిస్తూ రాగరంజకంగా కార్యక్రమాన్ని రక్తి కట్టించడం ఆయనకే చెల్లిందని, నిరక్ష రాస్యుడైన రాములుకు తెలంగాణ భాష, పౌరాణిక గాథలు తదితర అంశాలపై గట్టి పట్టు ఉండేదన్నారు.ఒగ్గు కథ పాఠాలు నేర్పే బడి తెరవాలన్న ఆయన కల సాకారవ్వలేదని, తాను తలపోసిన ఆకాంక్ష నెరవేరకుండానే అనారోగ్యం ఆయనను బలిగొందని, తెలంగాణ సాంస్కృతిక ఉద్యమ చరిత్ర పుటాల్లో మాత్రం మిద్దెల రాములు చిర స్థాయిగా నిలిచిపోయారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు నరేష్, ముఖేష్, చంద్రకళ, శైలజ, మమత, స్వప్న, భూజ్యోతి తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు



## కడుపు నొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య

సైదాపూర్, ప్రభాత వార్త:



సైదాపూర్ మండలంలోని ఎలబోతారం గ్రామానికి చెందిన భాషవేణి సంపత్(27) అనే వ్యక్తి విపరీతమైన కడుపు నొప్పి భరించలేక బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ పరిధీలో కాజీపేట వైపు వెళ్తున్న రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల ప్రకారం.... ఎలబోతారం గ్రామానికి చెందిన మృతుడు బాషబోయిన సంపత్ హుజురాబాద్ ఓ రైస్ మిల్లులో ఆపరేటర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తుండగా అప్పుడప్పుడు కడుపునొప్పి వచ్చేది. గత కొంత కాలంగా ఇలానే జరుగుతుండగా బుధవారం రాత్రి 11 గంటల సమయంలో బిజిగిరి షరీఫ్ స్టేషన్ పరిధీలోని కాజీపేట వైపు వెళ్తున్న రైలు కింద పడి ఒక కాలు చేయి విరిగి పడడంతో అక్కడి స్థానికులు చూసి తన ఊరులోని బంధువులకు సమాచారం అందించి 108కు ఫోన్ చేసి హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న బంధువులు హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని అక్కడి నుండి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. కాగా సంపత్ కు భార్య శ్రీలత, ఇద్దరు పిల్లలు, తల్లి కలరు. భార్య శ్రీలత ప్రభుత్వ రైల్వే పోలీసులకు ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు.

## రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

బుధవారం రాత్రి బాషావేణి సంపత్ (32) అనే వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడగా వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం హుజురాబాద్ మండలం ఎలబోతారం గ్రామానికి చెందిన బాషావేణి సంపత్ హుజురాబాద్ పట్టణంలోని అన్నపూర్ణ రైస్‌మిల్ ఆపరేటర్‌గా పనిచేసేవారని కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ కి దగ్గరలో గల ఫ్లైఓవర్ వద్ద తన బైక్ పార్కింగ్ చేసి రైల్ పట్టాలపై ఏదో రైలు బండిచే ఆత్మహత్య చేసుకొనగా బలమైన గాయాలు అయినందున చికిత్స నిమిత్తం ఎంజీఎం హస్పటల్ వరంగల్ కి తరలించగా చికిత్స పొందుతూ గురువారం తెల్లవారు జామున మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య శ్రీలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బిఎస్‌పి కార్యకర్త మృతి

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం లంబాడి పల్లి గ్రామానికి చెందిన కట్కూరి వంశీ బిఎస్పి కార్యకర్త ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా గురువారం చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ మేరకు లంబాడిపల్లి లో మృతుడు వంశీ పార్థీవ దేహనికి చొప్పదండి నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ ఇంచార్జీ మంద రవీందర్ తో పాటు పలువురు కార్యకర్తలు పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి మండల కోశాధికారి రూపేష్, నాయకులు తిరుపతి, అజయ్, దిలీప్, ప్రదీప్, రాజేష్, ప్రేమ్ సాగర్, కరుణాకర్, మహేష్, అరుణ్, కిరణ్, తిరుపతి పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య యత్నం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పిట్టల అజయ్ అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. అజయ్ గంజాయి విక్రయిస్తుండగా బుధవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేసి చందుర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బుధవారం రాత్రి సొంత పూచికత్తుపై వదిలి పెట్టగా అజయ్ ఇంట్లో పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమైన చందుర్తి ఎస్ఐ సిరిసిల్ల అశోక్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా, అజయ్ గంజాయి కేసులో అరెస్టయ్యాడని, సొంత పూచికత్తుపై వదిలి పెట్టడం జరిగిందని, అజయ్ ఆత్మహత్య యత్నం విషయం తమకు తెలియదన్నారు.

# గృహలక్ష్మి పథకానికి 1153 దరఖాస్తులు

చందుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టగా, గురువారం వరకు 1153 దరఖాస్తులు వచ్చినట్లు చందుర్తి ఎంపిడిఓ రవీందర్ తెలిపారు. గృహలక్ష్మి పథకానికి ఈ నెల 10వ తేదీ చివరి రోజు కావడంతో మండలంలో వివిధ గ్రామాలకు చెందిన మహిళలు దరఖాస్తు నమోదు చేసుకోవడానికి బారులు తీరారు.

# అంటకాలపల్లి మహిళా గ్రూప్‌లో 14లక్షలు స్వాహా ?

-విచారణలో వీఓఏ స్వంతానికి వాడుకున్నట్లుగా తేలింది
-ఎలా జరిగిందో, లబోదిబో అంటున్న మహిళా సంఘ సభ్యులు
-గంటపాటు చిన్నముల్కనూర్ రోడ్డుపై బైఠాయించి నిరసన
-స్వాహాలో ఐకేపీ సీసీ పాత్ర ఉన్నదని మహిళల ఆరోపణ ?

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలో మహిళా స్వశక్తి సంఘాల లక్షలాది రూపాయల డబ్బులు స్వంతానికి వాడుకుంటున్న వీఓఏలతో బాటు ఐకేపీ (సెర్ప్) సిబ్బంది ప్రమేయం ఉండటంతో అక్రమాలు మెల్ల మెల్లగా బయటకు వస్తుండటంతో మహిళలు గొల్లుమంటున్నారు. మొన్నటి వరకు లంబాడిపల్లి గ్రామంలో మహిళా స్వశక్తి గ్రూప్ డబ్బులు వీవోఏ స్వంతానికి వాడుకున్న విషయం మరవకముందే నేడు అంటకాలపల్లి (రామంచ) గ్రామ పరిధిలో ఉన్న 12సంఘాలలోని మహిళలకు తెలియకుండా వారిని మభ్య పెట్టిన సదరు వీవోఏ ఏకంగా 14లక్షల ? రూపాయలు స్వాహా చేసినట్లు ఐకేపీ ఏపీఎం, సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామంలో గురువారం రోజున మహిళా సంఘ సభ్యుల సమక్షంలో చేసిన విచారణలో వెల్లడైనట్లు ఏపీఎం మట్టెల సంపత్ తెలిపారు. ఇట్టి 14లక్షల స్వాహా చేసిన విషయం తెలియడంతో మహిళలు పెద్ద ఎత్తున ఐకేపీ అధికారుల మీద నిరసన తెలిపి, అట్టి డబ్బులు తిరిగి వీవోఏ నుండి కట్టించాలని, సదరు సీసీని, వీవోఏను ఇక్కడి తీసుకురావాలని పట్టుబట్టారు. ఒక దశలో సిబ్బందిని నిర్బంధించే ప్రయత్నం కూడా చేశారు. అక్కడికి వచ్చిన జిల్లా అడిషనల్ డీఆర్‌డీఓ వెంకటేశ్వర్లు కారుకు అడ్డంగా మహిళలు క్రిమిసంహార మందు డబ్బా పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం చిన్న ముల్కనూర్ రోడ్డుపై అంటకాలపల్లి గ్రామ మహిళలు బైఠాయించి తమకు న్యాయం జరిపించాలంటూ, తమకు ఏ మాత్రం తెలియకుండా స్వాహా చేసిన 14లక్షల డబ్బును వీఓఏ, సీసీ నుండి తిరిగి కట్టించాలని ధర్నా, రాస్తారోకో చేశారు. పోలీసుల రంగ ప్రవేశంతో ధర్నా విరమించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి మహిళా సంఘ వీవోఏ, ఐకేపీ సీసీ మీద ఫిర్యాదు చేసినట్లు ఎస్సై సామల రాజేష్ తెలిపారు. అంటకాలపల్లి విచారణ కార్యక్రమంలో ఏపీఎం మట్టెల సంపత్, సీసీలు సత్యనారాయణ, వెంకటమల్లు, వెంకటేశ్వర్లు, స్త్రీనిధి మేనేజర్లు మదర్, అనిల్, సీబీఓ ఆడిటర్ అనంతరెడ్డి, వీఓ అధ్యక్షురాలు రమ, అకౌంటెంట్ శైలజ, గ్రామ ఉపసర్పంచ్ ఒంటెల కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్షేత్ర పర్యటన

కోరుట్ల, ఆగష్టు 10, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసరస్వతీ శిశు మందిర్ హైస్కూల్‌లో విద్యార్థులు స్థానిక వెటర్నరీ కళాశాలలో వెటర్నరీ ఫీల్డ్ అవగాహన కార్యక్రమానికి హాజరు అయి, వివిధ రకాల విభాగాలను సందర్శించడం జరిగింది. వైద్య కళాశాల అధికారి సుజాతసింగ్ అన్ని విభాగాలకు సంబంధించిన క్లినికల్ రూమ్స్, వ్యాక్సినేషన్ సెంటర్, అనాటమీ రూం, పాథలోజి రూమ్, వివిధ రకాల జంతువుల ఫార్మ్, జంతువుల పరిరక్షణ, వాటి సంరక్షణ విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. ప్రతి విభాగంలో చురుకుగా ఉత్సాహంగా తిలకించి, వారికి కలిగిన సందేహాలను కూడా నివృత్తి చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేష్, కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఖబరస్థాన్ స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించిన ముస్లింలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎన్టీపీసీలో ముస్లిం మైనారిటీలకు మేడిపల్లి శివారులో ఖబరాస్థన్‌కు స్థలం కేటాయించారు. గత నాలుగు నెలలుగా ముస్లింకు కేటాయించిన స్థలంలో చనిపోయిన వారిని ఖననం చేస్తున్నామని,గురువారం ఖననం చేయడానికి వెళ్లిన మమ్ముల్ని సింగరేణి యాజమాన్యం అక్కడికి చేరుకొని ఆ స్థలం సింగరేణికి సంబంధించిన స్థలమని, వారిని అనుమతి ఇవ్వకపోడంతో తమకు ఖబరస్థాన్ కోసం స్థలం కేటాయించి, తమ సమస్యలను పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ముస్లిం మైనార్టీలు ధర్నాకు దిగారు. ఇది ఇలా ఉండగా కాంగ్రెస్ నాయకులను ముస్లిం సోదరులను రెచ్చగొట్టే ఈ కార్యక్రమం చేయించారని అధికార పార్టీ నాయకులు ఆరోపించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని చెంజర్ల గ్రామానికి చెందిన సిరిసిల్ల లక్ష్మణ్ కుమారుడు, మానకొండూర్‌లో బొల్ల మైసయ్య ఇటీవల మృతిచెందగా గురువారం మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ బాధిత కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాళ్ల కుమార్, రమేష్, శ్రీనివాస్, అంజయ్య, తడుకపల్లి నారాయణ, జాగిరి రమేష్‌గౌడ్, బొల్లం అనిల్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీరాజం కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

కోరుట్ల, ఆగష్టు 10, ప్రభాతవార్త



9వ వార్డు కౌన్సిలర్ పోగుల ఉమారాణి భర్త పోగుల లక్ష్మీరాజం ఇటీవల హత్యకు గురయ్యాడు. కాగా ఆయన కుటుంబాన్ని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ ఎల్. రమణలు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు లక్ష్మీరాజం కుటుంబానికివ మనోధైర్యాన్ని అందించి, అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో అధికారుల పాత్రకీలకం

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ఉన్న ప్రజలకు అందాలంటే ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు అన్నారు. గురు వారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ స్రవంతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. గ్రామంలో ఒకే రేషన్‌కార్డు ఉండటం వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని అదనపు షాపు ఏర్పాటుకు అధికారులు కృషి చేయాలని ముప్పిరితోట శివారులో 295 సర్వే నెంబర్లు ఎంతమందికి పట్టాలిచ్చారు.చెప్పాలని రెవెన్యూ అధికారులను ముప్పిరితోట సర్పంచ్ ఐలయ్య కోరారు.ప్రభుత్వ భూమి అక్రమణకు గురవుతుందా అన్నారు. మండల కేంద్రానికి వచ్చే రోడ్డు పూర్తిగా చెడిపోయి ద్విచక్ర వాహనాలపై వస్తే ఎక్కడ ప్రమాదం జరుగుతుం దోనని భయంగా ఉందని అధికారులు చర్యలు తీసుకోవాలని ర్యాకేల్‌దేవ్‌పల్లి సర్పంచ్ విజేందర్‌రెడ్డి,అధికారులకు సూచించారు. నారాయణపల్లి స్మశాన వాటికకు కరెంటు సప్లై ఇవ్వాలని సర్పంచి కొండల్‌రెడ్డి విద్యుత్ అధికారులను కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో జరిగే కార్యక్రమాలకు ప్రోటోకాల్ పాటించడం లేదని ఐసిడిసి అధికారిపై ఎంపీపీ స్రవంతి ఆగ్రహారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్రవంతి మాట్లాడుతూ అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా చూడాలని సూచించారు. మండలంలో ఉన్న అభివృద్ధి పనులు పెండింగ్ పనులపై ప్రజాప్రతినిధులు,అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ మండిగ రేణుక,తహసీల్దార్ స్వర్ణ,ఎంపీడీవో శ్రీనివాసమూర్తి,ఎంపీవో అనిల్‌రెడ్డి, ఎంపీటీసీలు లక్ష్మీ, సావిత్రమ్మ,ఎల్లమ్మ,సర్పంచులు కొండారెడ్డి,విజేందర్‌రెడ్డి, ఐలయ్యయాదవ్, సింగిరెడ్డి,ఎల్లవ్వలతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## లక్ష్మీరాజం మృతి పట్ల ఘన నివాళులు

కోరుట్ల, ఆగష్టు 10, ప్రభాతవార్త



గత రెండు రోజుల క్రితం కౌన్సిలర్ భర్త పోగుల లక్ష్మీరాజం హత్యకు గురికాగా, ఆయన మృతి పట్ల పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ బాధ్యతయుతమైన పదవిలో ఉన్న లక్ష్మీరాజంను హతమార్చడం దిగ్భాంతికి గురి చేసిందన్నారు. హత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు శంకర్, నర్సయ్య, భాజన్న, భూమయ్య, గంగాధర్, రమేష్, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీ యుద్ధభేరి విజయవంతం చేయాలి

కోరుట్ల, ఆగష్టు 10, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 13న కోరుట్ల పట్టణంలో నిర్వహించే ఆత్మగౌరవ (పద్మశాలీ యుద్ధభేరి) సభను విజయవంతం చేయాలని పద్మశాలీ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు బోగ వెంకటేశ్వర్లు అన్నారు. పద్మశాలీ ఆత్మగౌరవ సభ ప్రాంగణంలో జిల్లా పద్మశాలీ సంఘం కార్యవర్గం, జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని 33జిల్లాల నుండి సుమారు లక్ష మంది వచ్చే అవకాశం ఉందని, ఇందు కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని, జిల్లా నుండి అన్ని మండలాల పద్మశాలీలను జనసమీకరణ చేయాలన్నారు. అనంతరం సభస్థలిని ఎమ్మెల్సీ ఎల్.రమణ సందర్శించి, ఏర్పాట్లలో పలు మార్పులు చేసి, సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్ష, కార్యదర్శులు కటుకం శ్రీనివాస్, చెట్‌పల్లి సుధాకర్, వీరబత్తిని శ్రీనివాస్, శంకరయ్య, రాజేశం, పలు మండపాల నాయకులు శంకరయ్య, తుమ్మ రాజేశం, మల్లాపూర్, ధశరథం, సాయిశంకర్, దేవేందర్, సురేష్, గణేష్, లతో పాటూ తదితరులు పాల్గొన్నారు

## రెండవ ఏఎన్ఎంల మౌన నిరసన

కోరుట్ల టౌన్, ఆగష్టు 10, ప్రభాతవార్త



పట్టణంలోని అల్లమల్ల గుట్ట ప్రాంతంలోని పీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్న రెండవ ఎఎన్ఎంలు మౌన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీహెచ్‌సీ ప్రాంగణంలో నిర్వహిస్తున్న విధుల్లో భాగంగా సంతకాలు చేయడానికి వెళితే అట్టి సబ్ సెంటర్ వైద్యులు రాష్ట్ర స్థాయిలో మీ అందరినీ తిరిగి విధుల్లోకి చేరితేనే సంతకాలు చేయనిస్తామన్నారు. దీనికి నిరసన సబ్ సెంటర్ ప్రాంగణంలో మౌన దీక్ష చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు సౌజన్య, రజిత, శారధ, మధురిత, సౌజన్య, టి.రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఈవీయం, వీవీ ప్యాడ్‌లపై అవగాహన

కోరుట్ల టౌన్, ఆగష్టు 10, ప్రభాతవార్త



పట్టణంలోని 3వ వార్డులోని ప్రభుత్వ పాఠశాలలో ఈవీయం, వీవీ ప్యాడ్‌లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ ఈవీయం, వీవీ ప్యాడ్ పనితీరుపై అవగాహన చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, యూత్ అధ్యక్షుడు బలిజ శివ, అంగన్‌వాడీ టీచర్లు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ భరతమాతను,మహిళలను అవమానించేలా మాట్లాడడం తగదు

జగిత్యాల,ప్రభాతవార్త :



భారతదేశ విలువలు,భారతమాతను అవమానించేలా కాంగ్రెస్ అగ్రనేత,ఎంపి రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో మాట్లాడడం తగదని పలికారు.భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో జగిత్యాల స్థానిక తహశీల్ చౌరస్తాలో కాంగ్రెస్ అగ్రనేత,ఎంపి రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు.రాహుల్‌గాంధీ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం భారత్ సురక్ష సమితి ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎసిఎస్ రాజు,అక్కినపెల్లి కాశీనాథం,ఎన్నామనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ,లోక్ సభలో రాహుల్‌గాంధీ భాషను చూస్తే ఆయన భారతీయుడే అనే అనుమానం కల్గుతుందన్నారు.దేశంలో ఏ సంఘటన జరిగినా అందకు ప్రధాని మోదీని బాధ్యులను చేయాలనుకోవడం మానుకోవాలన్నారు. మణిపూర్‌లో అల్లరు దురదృష్టకరమని,ఆ రాష్ట్రంలో శాంతియుత వాతావరణం నెలకొనేలా కేంద్రం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.అందరికీ ఆదర్శంగా ఉండాల్సిన బాధ్యతాయుతమైన ఎంపిగా ఉన్న రాహుల్‌గాంధీ మహిళా మంత్రి స్మృతి ఇరానీ పట్ల తన అనుచిత ప్రవర్తన దేశంలోని మహిళా సమాజాన్ని కించపరిచే విధంగా ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ బేషరతుగా క్షమాపణలు చెప్పాలి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం,కట్ట విజయ్,దేవరాజం,యన్నమనేని శ్రీనివాస్‌రావు,వేముల పోచమల్లు,నరేందుల శ్రీనివాస్,తునికి అంజయ్య,శీలా గంగారాం, మదిశెట్టి మల్లేషం,బశెట్టి ప్రభాకర్,బడే శంకర్, లక్ష్మారెడ్డి,కొత్తకొండ బాలయ్య,గదసు భూమయ్య, రాగిల్ల నారాయణ,బొందుకురి శ్రీనివాస్,గట్ల రాధాకిరణ్,గట్ల శ్రీనివాస్,బసెట్టి దుబ్బరాజం, కోలుగురి రవిప్రసాద్‌రావు,సిరిపురం గంగారాం, సంపత్‌రావు,రుద్రంగి వేణుగోపాల్,బసెట్టి ప్రభాకర్,కొప్పు శ్రీనివాస్, నరేంధర్,రాములు, సంతోష్,బిట్టు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

## తపస్ జిల్లా స్థాయి ధర్నాలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.గురువారం స్థానిక జిల్లా కలెక్టరేట్ ముందు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు.దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీలు వెంటనే చేపట్టాలన్నారు.317 జీవోను పునపరిశీలించి బాధితులకు న్యాయం చేయాలన్నారు.సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కాలానుగుణంగా ఉపాద్యాయుల ఉద్యోగులకు ఇచ్చే పిఆర్సీ కమిటీ వేయాలని ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.లోపభూయిష్టంగా ఉన్నజోనల్ విధానాన్ని సవరించి ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు.పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని డిమాండ్ చేశారు.స్థానిక ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని,రాష్ట్ర ప్రభుత్వం తప్పక ఉపాధ్యాయుల డిమాండ్లను నెరవేరస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ముదిగంటి రవీంధర్‌రెడ్డి,భోగ శ్రావణి,చిలుకమర్రి మదన్మోహన్,కాంగ్రెస్ నాయకులు బండ శంకర్,జిల్లా టిజివో అధ్యక్షులు రంగుల సంతోష్‌కుమార్,ఎంపి వల సంఘం జిల్లా అధ్యక్షులు కందుకూరు రవిబాబు,పెన్ననర్ల సంఘం నాయకులు కొల్చల రవీంధర్, అశోక్‌రావు,తదితరులు సంఘీభావం ప్రకటించి ప్రసంగించారు.జిల్లా నాయకులు జీవి రామకృష్ణ, రాజేంధర్, రఘునందన్, రమేష్, శ్రీనివాసరావు, రజనీకాంత్,లింగారెడ్డి,శివప్రసాద్,నాంపెల్లి మల్లేషం, శ్రీనివాస్, నర్సాగౌడ్, మల్లారెడ్డి, రాజేంద్రప్రసాద్,వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎఎన్‌ఎంల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిరసన

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఎఎన్ ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆరు రోజులుగా వివిధ రకాలుగా రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తున్నారు.

గురువారం జగిత్యాల జిల్లాలోని ఎఎన్‌ఎంలు వారు పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద మౌన దీక్ష చేశారు.ఇతర ప్రభుత్వ శాఖల్లో పనిచేసిన వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన మాదిరిగా మమ్మల్ని సైతం గుర్తించి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్‌తో 6 రోజులుగా నిరసన తెలుపుతున్నామని ఎఐటియుసికి అనుబందంగా పనిచేస్తున్న కొనసాగుతున్న రాష్ట్ర ఎఎన్‌ఎంల సంఘం ప్రధాన కార్యదర్శి మధురిమ తెలిపారు.సహకరిస్తున్న వారందరికీ పేరుపేరునా మధురిమ కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధ్యాయులకు సంఘీభావం

జగిత్యాల,ప్రభాతవార్త :




తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టిపియుఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిష్కారానికి జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి,బిజెపి జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ చిలుకమర్రి మధన్ మోహన్‌లుపాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి,జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజుతో పాటు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆజాదిక అమృత్ మహోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఆజాదిక అమృత్ మహో త్సవం ఘనంగా నిర్వహించారు. జీవ వైవిద్య పరిరక్షణ, భారత వారసత్వ, సంస్కృతి పరిరక్షణలో భాగంగా మేరి మాటి మేరి దేశ్ కార్యక్రమాన్ని స్పూర్తిదాయకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగశీలుల భారత జాతి సమగ్రత ఉన్నతికి కృషిచేసిన మహానుభావుల త్యాగాలను స్మరించుకుని పంచ ప్రాణ ప్రతిజ్ఞను పఠించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు, అధ్యాపకులు ధర్మపురి, కృష్ణమూర్తిలతో పాలు ఎన్ఎస్ఎస్ వాలంటరీలు, విద్యార్థిని, విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన కొంపల్లి రాజమల్లు (62) వ్యక్తి గురువారం సాయంత్రం గ్రామ శివారులో అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. మృతికి గల కారణాలు తెలియరాలేదు. విషయం తెలుసుకున్న ఎస్సై మహేష్ సంఘటన స్థలానికి వెళ్లి శవాన్ని పరిశీలించి పోస్టుమార్టంకై సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

# జగిత్యాల వార్త

## కార్మిక శక్తి బిడి వర్కర్స్ జిల్లా కార్యదర్శిగా బొల్లి అశోక్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



కార్మిక శక్తి బిడి వర్కర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా కార్యదర్శిగా బొల్లి అశోక్ నియమితు లయ్యారు. బుధవారం ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు గంగం స్వామి నియామక పత్రం అందజేశారు.రాష్ట్ర అధ్యక్షులు వీరబత్తిని మల్లేషం ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టామ న్నారు.కార్మికులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ పూర్తి సహకారాలు అందించాలని స్వామి సూచించారు.తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి బొల్లి అశోక్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్ల అశోక్‌తో పాటు పలువురు ఉన్నారు.

## కొడిమ్యాల మండల సెర్ప్ ఐకెపి ఇంచార్జిగా వొడ్నాల రాజు

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండల సెర్ప్ ఐకెపి ఇంచార్జీ ఎపిఎంగా వొడ్నాల రాజును నియమిస్తూ జగిత్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కుందారపు లక్ష్మినారాయణ గురువారం ఉత్తర్వులను జారీ చేశారు.ఇప్పటి వరకు కొడిమ్యాల మండల ఎపియంగా పనిచేసిన దేవరాజ్ సెలవులు వెళ్లడంతో ఇదే కార్యాలయంలో కమ్యూనిటీ కో ఆర్డినేటర్‌గా పనిచేస్తున్న వొడ్నాల రాజుకు ఇంచార్జీ ఎపియంగా బాధ్యతలను అప్పగించారు.కాగా వొడ్నాల రాజు స్థానిక సెర్ప్ ఐకెపి కార్యాలయంలో బాధ్యతలను తీసుకోవడం జరిగింది.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కొడిమ్యాల మండలంలో పనిచేస్తున్న ఉపాద్యాయుల సభ్యత్వ నమోదు 108 విజయవంతంగా దాటింది.తపస్ ఉపాద్యాయుల సంఘం పట్ల ఆధర అభిమానం తెలిపిన ఉపాద్యాయులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఉద్యమ జాగరణ నెల రోజుల కార్యక్రమం ప్రకటించి గురువారం కలెక్టరేట్ వద్ద జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరమల్ల వెంకటరమణరావు మాట్లాడుతూ పిఆర్సీ కమిటీ వేసి,ప్రభుత్వం వెంటనే మధ్యంతర భృతి ప్రకటించాలి.పెండింగ్‌లో ఉన్న అన్ని డిఎలు వెంటనే ప్రకటించాలని పాత పెన్షన్ విధానం పునరుద్దరించాలని,317 జివో ద్వారా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు సొంత జిల్లాలకు అవకాశం కల్పించాలని తదితర డిమాండ్లను వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయు సంఘం,అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ముమ్మాడి హరికృష్ణ ప్రసాద్,ఏనుగు ఆదిరెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు నాంపెల్లి మల్లేషం,గోనెపల్లి శ్రీనివాస్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జంగమ కుల సంఘ భవనానికి స్థలం కేటాయించాలి

జగిత్యాల,ప్రభాతవార్త :

జంగమ కుల సమాజానికి సమావేశాలు నిర్వహించుకునేందుకు స్థలంతో పాటు భవనానికి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేయాలని గురువారం ఆ సంఘానికి చెందిన పెద్దలు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.జగిత్యాల జిల్లాలో 80 జంగమ కుల కుటుంబాలు ఉన్నాయని,ప్రతినెల సంఘ సమావేశం జరుపుకుంటామని జంగమ సమాజానికి జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థలాన్ని మంజూరు చేయాలని కోరారు.స్థల మంజూరుతో పాటు సంఘ భవనానికి నిదులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కె.జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి గంటిమఠం నిరంజన్,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వార్తకు స్పందన.....వాగుపై తాత్కాలిక కల్వర్టు నిర్మాణం

## కల్వర్టు నిర్మాణంతో గ్రామస్తులకు, ప్రయాణికులకు తీకిన ఇక్కట్లు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**
వరద తాకిడికి తేరుకోని గ్రామాలు అనే కథణం వార్త జాతీయ తెలుగు దిన పత్రికలో ఈ నెల 4 ప్రచురితం కాగా స్పందించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ వెంటనే తాత్కలిక కల్వార్టు (వంతెన) నిర్మాణ పనులు చేపట్టాలని స్థానిక ప్రజాప్రతినిదులను అదేశించారు. వెనుగుమట్ల వాగుపై వంతెన నిర్మాణం సాగుతుండగా , గ్రామస్తుల, వ్యవసాయదారుల కొసం, వాహణ, ఇతర ప్రాయణికుల కోసం వాగుపై తాత్కలిక కల్వార్టును నిర్మించారు. మొన్న కురిసిన అధిక వార్షలతో వరదలు ఎక్కువ రాగ అ తాత్కలిక కల్వార్టు వరద తాకిడికి కొట్టకోని పోయిన విషయం తెలిసిందే. దీంతో గ్రామస్తులకు, వ్యవసాయదారులకు, పల్లే మిద ఉన్న ప్రజలకు, పాఠశాల కు వెల్లే విద్యార్థులు,వ్యవసాయ కూలీలు, గౌడ కార్మికులు, గొల్లపల్లి, వెల్కటూర్ ధర్మపురి ఇతర గ్రామాలకు, ప్రాంతాలకు వెల్లె వాహణ దారులకు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇట్టి విషయం తెలిసిన వెంటనే వార్త పత్రిలో ప్రచురించి వెనుమట్ల గ్రామస్తులు, పల్లెవాసులు, విద్యార్థులు పడుతున్న ఇబ్బందుల గురించిన మంత్రి కొప్పుల ఈశ్వరును వివరణ కోరగా తీవ్ర వరదల కారణంగా తాత్కలిక వంతెన కొట్టుక పోయిన విషయం తెలియదని,వాగులో వరద తీవ్రత తగ్గిన వెంటనే తాత్కలిక కల్వార్టు నిర్మిస్తామని, అలాగే వెనుమట్ల , పల్లె ప్రజలు, రైతులు ఇబ్బందులు పడకుండా స్థానిక ప్రజా ప్రతినిధులకు తెలుపుతానని, ఇంకేమైన అవసర ముంటె, సంభందిత అధికారులకు అధేశాలు జారి చేస్తానని పేర్కొన్నారు. దీంతో మంత్రి ఈశ్వర్ స్థానిక ప్రజా ప్రతినిధులకు తాత్కలిక కల్వార్లు త్వరగా నిర్మించాలని తెలు పడంతో 5 రోజులలో తాత్కలిక కల్వార్టు నిర్మాణం పూర్థికావడంతో వెనుగుమట్ల గ్రామస్తులు, పల్లె వాసులు,వాహనదారులు, ప్రయాణికులు అనందం వ్యక్తం చేస్తున్నారు.

# సదరం సర్టిఫికెట్లను సకాలంలో అందించాలి

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

**కరీంనగర్ ప్రభాతవార్త:**
సదరం సర్టిఫికేట్ల జారీలో జాప్యం కాకుండా అర్హులకు సకాలంలో సర్టిఫికేట్లను అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యాధికారులు, డిఆర్డిఓ, డిడబ్ల్యూఓ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సదరం సర్టిఫికేట్ల కొరకు తరుచు ఫిర్యాదులు వస్తున్నందున జిల్లాలో 50 స్లాబ్ బుక్కింగ్‌లతో నిర్వహించే సదరం క్యాంపులను 100కు పెంచాలని ఆదేశించారు. గతంలో ఆర్థో, మానసిక, వినికిడిలోపం, కంటి చూపు లోపం ఉన్నవారిలో అర్హులకు సర్టిఫికేట్‌లను అందించేలా చూడాలని అన్నారు. హుజురాబాద్‌లో క్యాంపులు నిర్వహించాలని, ప్రజలకు, దివ్యాంగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీలత, డిడబ్ల్యూఓ సంధ్యారాణి, కరీంనగర్ మెడికల్ సూపరింటెండెంట్ కృష్ణప్రసాద్, జిల్లా అదనపు



వైద్యాధికారి సుజాత, హుజురాబాద్ మెడికల్ సూపరింటెండెంట్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 వాయిదా వేయాలి

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ఆదరణ, పోటీ ఉన్న గ్రూప్ పరీక్షకు ముందు, తర్వాత వివిధ పరీక్షలు ఉన్న తరుణంలో గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేసి పరీక్షల తేదిలను ప్రకటించాలని కాంగ్రెస్ పట్టణా ధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా ప్రభుత్వంను డిమాండ్ చేశారు. గురువారం టిపిసిసి కల్వకుంట్ల సుజిత్‌రావు ఆదేశాల మేరకు పట్టణంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రూప్ 2 పరీక్షలకు కేవలం 6రోజుల ముందు గురుకుల టీచర్‌ల పరీక్షలు, మూడు రోజుల తరువాత జూనియర్ లెక్చరర్‌ల పరీక్షలతో పాటు అనేక పోటీ పరీక్షలకు సిద్దపడే అభ్యర్థులకు ఇబ్బందులు ఎదురవుతాయని దీని వలన ఏ పోటీ పరీక్షలలో ఉత్తీర్ణులు కాలేరని తెలిపారు. గ్రూప్ 2 పరీక్ష వాయిదా తేదిలను మార్చి వేరే తేదిలను ప్రకటించాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుల కోరె రాజ్‌కుమార్, జీదుల శ్రీలక్, మహిపాల్, సమీర్, ఉదయ్‌కుమార్, అన్వర్, అడ్లూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘర్ ఘర్ ఉత్సవాలకు జాతీయ జెండాలు సిద్ధం

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాలను అమ్మకానికి సిద్ధం చేశామని కేవలం రూ. 25లను చెల్లించి జాతీయ జెండాను తీసుకోవాల్సిందిగా బ్రాంచ్ హెడ్ మాస్టర్ దురిశెట్టి రాజేశం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందింపజేయాలని ఆలోచనలతో ఇంటింటికి స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాలను ఎగురవేయాలని తద్వారా స్వాతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మెన్ మోహన్‌రెడ్డి, విష్ణువర్ధన్, రాజుకొండ, గణేష్, బుజ్జిగౌడ్, రంజిత్‌లు పాల్గొన్నారు.

# సండే ఫండే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**కరీంనగర్ ప్రభాతవార్త:**



కరీంనగర్ కేబుల్ బ్రిడ్జిపై నిర్వహించనున్న సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. గురువారం కేబుల్ బ్రిడ్జిపై శని, ఆదివారాలలో సండే ఫండే పేరుతో ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేలా నిర్వహించనున్న సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, సిపి, మేయర్‌లతో కలిసి రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆగస్టు 15న సాయంత్రం కేబుల్ బ్రిడ్జిపై నిర్వహించున్న ఏర్పాట్లపై అధికారులు, కార్యక్రమ నిర్వహకులకు మంత్రి దిశానిర్ధేశం చేశారు. కార్యక్రమాలు నిర్వహణకు ముందుగానే వాహనాల రాకపోకలను నిలిపివేసి ప్రజలు కాలినడకన వచ్చే విధంగా చూడాలని, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, ఫుడ్ స్టాల్, ప్రజలను ప్రధానంగా పిల్లలను ఆకట్టుకునే విధంగా అతిధులను సిని, సంగీత కళాకారులను పిలిపించి అద్భుతంగా కార్యక్రమానికి నిర్వహించాలని, అదే విధంగా 20వ తేదీ ఆదివారం కూడా నిర్వహించే కార్యక్రమానికి ఇప్పటి నుండే కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, జిల్లా కలెక్టర్ బి.గోపి, సీపీ సుబ్బరాయుడు, మానకొండూరు శాసనసభ్యులు రసమయి బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారానికి హాజరైన మంత్రి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలం కాల్వ గ్రామంలో కొలువైన శ్రీ కాల్వ లక్ష్మి నర్సింహస్వామి దేవస్థానం నూతన పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేవాదాయశాఖ ఇన్స్‌పెక్టర్ రవికిషన్ పాలక సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

# మెట్‌పల్లి వార్త

## ఆగస్టు 15లోగా వ్యవసాయ గణన పూర్తి చేయాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
జిల్లాలో ఆగస్టు 15లోగా వ్యవసాయ గణన పూర్తి చేయాలని ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్ అన్నారు. గురువారం పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన 11వ వ్యవసాయ భూమి గణన శిక్షణ తరగతి కార్యక్రమంలో సిపిఓ గంప రవీందర్ పాల్గొని అవగాహన కల్పించారు. స్వతంత్ర భారత దేశంలో మొదటి సారి 1970-71 ప్రాంతంలో కమతాల గణన చేశామని, చివరి సారిగా 2015-16 సంవత్సరంలో జరిగిందని, ప్రస్తుతం 2021-22 సంవత్సరానికి ప్రామణికంగా తీసుకుంటూ కమతాల గణన చేపట్టామని తెలిపారు. జిల్లాలో మొదటి దశ కమతాల గణన కోసం 54 మంది వ్యవసాయ విస్తరణ అధికారులను ఎన్యూమరేటర్స్‌గా నియమిస్తున్నామని, వీరిని 18 మంది సూపర్ వైజర్లు పర్యవేక్షిస్తారని తెలిపారు. మొదటి దశ గణన ఆగస్టు 15లోగా పూర్తి చేయాలని సిపిఓ అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, లీడ్ బ్యాంక్ మెనేజర్ వెంకటేష్, సహాయ సంచాలకులు వెంకట రమణ, ఉప గణాంక అధికారి హరిక్రిష్ణ, సంబంధిత అధికారులున్నారు.

## అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బస్‌పాస్‌ల పంపిణీ

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



మల్లాపూర్ మండల కేంద్రం లోని మోడల్ స్కూల్‌లు చదువుకునే వివిధ గ్రామాల విద్యార్థిని, విద్యార్థులకు సుమారు 50 బస్‌పాస్‌లను మల్లాపూర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. ఈ బస్‌పాస్‌లకు అయ్యే ఖర్చులను అంబేద్కర్ యూత్ తరుపున అందిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులను అభ్యసించి మండలానికి మంచి పేరు తీసుకవచ్చి తల్లిదండ్రులు కన్న కళలను నిజం చేయాలని కోరారు. ఇటి ట బస్‌పాస్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబ్కేదర్ యూత్ అధ్యక్షుడు బండారి రమేష్, ఉపాధ్యక్షుడు రామ నవీన్, ఆకుతోట నరేష్, పెద్దిరెడ్డి లక్ష్మణ్, అజయ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అలియోద్దిన్, ఉపాధ్యాయులు, కండక్టర్ శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం నూతన తహసీల్దార్‌గా ప్రసాద్

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**



ఇబ్రహీంపట్నం మండల నూతన తహసీల్దార్‌గా జి.ప్రసాద్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇబ్రహీంపట్నం మండల తహసీల్దార్‌గా పనిచేసిన రవికిరణ్ ఇదే జిల్లాలోని భీమావరం మండలానికి బదిలీ అయ్యారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ప్రసాద్ బదిలీపై ఇబ్రహీంపట్నంకు వచ్చారు. కాగా నూతన తహసీల్దార్ ప్రసాద్‌కు డిప్యూటీ తహసీల్దార్ పద్మ, సీనియర్ అసిస్టెంట్ అనురాధ, ఆర్ఐ సామల్ల రమేష్, జూనియర్ అసిస్టెంట్‌షభానా, ఇతర రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మల్లాపూర్ తహసీల్దార్‌గా వీర్‌సింగ్

**మల్లాపూర్- ప్రభాతవార్త :**



మల్లాపూర్ మండల నూతన తహసీల్దార్‌గా లకావత్ వీర్‌సింగ్ గురువారం పదవిబాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం నుండి బదిలీపై మల్లాపూర్ తహసీల్దార్‌గా లకావత్‌సింగ్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు నూతన తహసీల్దార్ లకావత్ సింగ్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ తన సేవలు అందిస్తానని తెలిపారు.

# మహిళలకు అండగా జిల్లా షీ టీం

**సిరిసిల్ల డిఎస్పి ఉదయ్ రెడ్డి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



మహిళలకు అండగా జిల్లా షీ టీం ఉంటుందని సిరిసిల్ల డిఎస్పి ఉదయ్ రెడ్డి అన్నారు.గురువారం పట్టణంలోని నర్సింగ్ కళాశాలలో షీ టీమ్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ విద్యార్థినిలు క్రమశిక్షణ సామర్థ్యం పాజిటివ్ ఆలోచనలతో జీవితంలో ముందుకు సాగాలన్నారు.సమయాన్ని వృధా చేయకుండా ఏర్పరుచుకున్న లక్ష్యాలను చేరుకునే వరకు నిరంతరం శ్రమించాలన్నారు.పోలీసులు మహిళ భద్రత కోసం నిరంతరం పని చేస్తున్నాయని అన్నారు.మహిళలు విద్యార్థినిలు ఆపద సమయంలో డయల్ 100,జిల్లా షీటీం నెంబర్ 8712656425 లేదా ద్వారా ఫిర్యాదు చేయవచ్చుని ఎలాంటి వేధింపులకి గురైనా అమ్మాయిలు మౌనంగా భరించవద్దని దైర్యంగా ముందుకు వచ్చి షీం సంప్రదించాలని కోరారు.విద్యార్థులు,యువతి యువకులు సైబర్ క్రైమ్ బారిన పడకుండా అందరికి సైబర్ క్రైం పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.సైబర్ క్రైం బారిన పడకుండా అవగాహన కల్పించాలని అన్నారు.నేరగాళ్ళ చేతుల్లో మోసపోయినట్లుగా గురిస్తే తక్షణమే 1930 టోల్‌ఫ్రీ నెంబర్ డయల్ 100 కి సమాచారం అందిస్తే వీలైనంత వరకు వీ డబ్బులు మీకు వస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ ఉపేందర్, షీటీం సిబ్బంది కళాశాల ప్రిన్సిపల్,షీటీం సిబ్బంది పాల్గొన్నారు.

## సైదాపూర్‌పోలీస్ స్టేషన్ ను సందర్శించిన లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్‌పి ఏ. నారాయణ

సైదాపూర్, ప్రభాత వార్త:



గురువారం సైదాపూర్ పోలీస్ స్టేషన్ ను లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్‌పి ఏ. నారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కాగా ఎస్‌పి రికార్డులను పరిశీలించి, పోలీస్ అధికారులు విధులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.

## అంతర్గత సిసి రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్సీ, విప్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ నిధుల ద్వారా మంజూరైన మూడు కోట్లతో మరుగు కాల్వలు, సిసి రోడ్డు పనులు కొనసాగుతున్న పనులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ నీల కుమార్ తో పాటు తదితరులు ఉన్నారు. ఆయన వెంట ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, సర్పంచులు నీల కుమార్, బండారి ముత్తయ్య, బిఆర్ గ్రామశాఖ అధ్యక్షుడు మహేష్ తో తదితరులు ఉన్నారు.

## ఆర్మీ జవాన్లకు ఘన సన్మానం చేసిన బిజెపి నాయకులు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు కొలనూర్ ఎంపిటిసి కారంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్మీ జవాన్లకు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కారంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఆజాదీ కా అమృత్ మహోత్సవం ముగింపు సందర్భంగా వీరులకు వందనం కార్యక్రమంలో భాగంగా 9 ఆగస్టు 1942 మహాత్మ గాంధీ చేపట్టిన క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తిగా తీసుకుని దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారికి, దేశ సేవ చేసిన ఆర్మీ ఉద్యోగులను సత్కరించాలని ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ, బిజెపి కేంద్ర పార్టీ పిలుపు మేరకు గురువారం కనగర్తి గ్రామంలో ఓదెల మండల కేంద్రంలో ఆర్మీ జవాన్లు కొంద్ర అశోక్, లక్కారస్ సురేందర్ లను శాలువాతో సత్కరించారు. ప్రతి గ్రామంలో 75 మొక్కలను నాటాలని అన్నారు. ఈనెల 13 నుండి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు, కొలనూర్ ఎంపిటిసి కారెంగుల శ్రీనివాస్, బిజెపి నాయకులు ఆది సతీష్, తూడి రాజేందర్, తీర్థాల కుమారస్వామి, ఎంబడి మల్లేష్, పిట్టల శివ కుమార్, మెరుగు సారంగం, జీడుల రాజయ్య, సతీష్, మహేష్, రాకేష్, అనిల్, రవి, నాగరాజ్, చంద్రశేఖర్, నరేష్, లక్ష్మయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ధూళికట్టలో గాలి కుంటి వ్యాధి టీకాల పంపిణీ

ఎలిగేడు,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ఆవులకు,గేదెలకు గాలికుంటు వ్యాధులు రాకుండా ఉచితంగా మందులను అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని గొల్లె కావేరి భూమేష్లు అన్నారు. గురువారం ధూళికట్ట గ్రామంలో 152 ఆవులు,గేదెలకు గాలికుంటు నివారణ టీకాలను పంపిణీ చేసినట్లు పశువైద్యాధికారి ఝాన్సీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలమిత్ర సమ్మయ్యతో పాటు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి

రుద్రంగి, ప్రభాత వార్త:




విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆధ్య గోలి ఫౌండేషన్ చైర్మన్ గోలి మోహన్ అన్నారు. గురువారం రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులకు గ్రామపంచాయతీ ఆవరణలో ఆధ్య గోలి ఫౌండేషన్ చైర్మన్ గోలి మోహన్ ఉన్నత చదువు, ఉద్యోగ కల్పనపై విద్యార్థులకు అవగాహన కల్పించి 242 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గోలి మోహన్ మాట్లాడుతూ... ప్రస్తుతం సమాజంలో సంకేత పరిజ్ఞానం అభివృద్ధి చెందిన తరుణంలో ప్రతి విద్యార్థికి సాంకేతిక విద్యా అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆధ్య గోలి ఫౌండేషన్ ద్వారా జాబ్ మేళాలు నిర్వహించి యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తున్నారు. విద్యార్థులు ఉన్నత విద్యా విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ ఫౌండేషన్ ను సంప్రదిస్తే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. రానున్న రోజుల్లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తర్రె ప్రభలత, నాయకులు తర్రె మనోహర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## తూములు పగిలి పొలాల్లోకి ఎస్సారెస్పీ నీరు

ఎలిగేడు,ప్రభాతవార్త :

డి-86 ఎస్సారెస్పీ తూములు పగిలి పొలాల్లోకి నీరు వృథాగా పోతుందని ఎస్సారెస్పీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవ డంలేదని లాలపల్లి గ్రామస్తులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఎస్సారెస్పీ నీళ్లు వదలడం వల్ల



తూముల నుండి వచ్చే వరదకు వేసిన వరి పంట పొలాల్లో ఇసుక మేటలు పెట్టి పట్ట నష్టం జరిగిందని పంట నష్టానికి అధికారులే బాధ్యత వహించాలని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం చైర్మన్ గుర్రం మల్లారెడ్డి అన్నారు.తూముల ద్వారా వరద వచ్చి పొలాలు నాశనం అవుతున్నాయని ఎస్సారెస్పీ అధికారులకు సమాచారం ఇస్తే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. తెగిన గండ్లను రైతులే బాగు చేసుకుంటున్నారని లక్షల రూపాయల జీతాలు తీసుకునే అధికారులు ఎస్సారెస్పీ కాలువలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

## నకిలీ గల్ఫ్ ఏజెంట్ల మోసాలకు మోసపోవద్దు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

నకిలీ గల్ఫ్ ఏజెంట్ల చేతుల్లో చిక్కి ప్రజలు మోసపోవద్దని ఎస్సై మహేష్ పిలుపునిచ్చారు. నకిలీ ఏజెంట్ల కట్టడికై జిల్లా పోలీస్ శాఖ అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గంభీరావుపేట మండలంలో అనాధికారికంగా కొనసాగుతున్న 10 మంది గల్ఫ్ ఏజెంట్లను గురువారం తహసీల్దార్ భూపతి ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లేవారు ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏజెంట్లను సంప్రదించి ఉపాధి అవకాశాలు పొందాలని తెలిపారు. ఇప్పటివరకు గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయిన బాధితులు నకిలీ గల్ఫ్ ఏజెంట్ల సమాచారమున్న ఉన్న వారు స్పెషల్ బ్రాంచ్ సీఐ 8712656411 నంబర్‌కు సంప్రదించి పూర్తి వివరాలు తెలియచేయాలని కోరారు. ఎవ్వరైనను నకిలీ గల్ఫ్ ఏజెంట్ల చేతిలో పడి మోసపోవద్దని కోరారు.




## ప్రమాద భీమా చెక్కు పంపిణి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



గాయత్రి బ్యాంక్ ఖాత దారుడైన రాజనర్సు ప్రమాదవశాత్తు మరణించగా ప్రమాద భీమా చెక్కును కుటుంబ సభ్యులకు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, తంగళపల్లి మండలం ఎంపిపి పడగల మానస అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ యందు ఖాతదారులకు ప్రమాదభీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు.మధ్య తరగతి వ్యాపార ఉద్యోగ వర్గ ప్రజలకు గాయత్రి బ్యాంకు వారు రుణాలను ఇస్తుందని అన్నారు.నామమాత్రం చార్జిలతో లక్ష రుపాయాల ప్రమాద భీమా ద్వారా ఖాతదారులకు కుటుంబాలకు తమ వంతు బాధ్యతని నిర్వర్తించగలుగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బుస్స లింగం బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఛలో కోరుట్ల పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి-ప్రభాతవార్త



ఆగస్టు 13 ఆదివారం రోజున రాజ్యాధికార సాధన కోసం పద్మశాలి రాజకీయ యుద్ధభేరి సందర్భంగా జరుగనున్న పద్మశాలి ఆత్మగౌరవ సభకు పద్మశాలి కులబాంధవులు అందరూ వేలాదిగా తరలి రావాలని రామగిరి మండలం బేగంపేట ఎక్స్ రోడ్ లో శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో చలో కోరుట్ల పోస్టర్ ఆవిష్కరించారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బండారి సదానందం,ప్రధానకార్యదర్శి డా.బొద్దుల జగన్,ఉపాధ్యక్షులు జడల చందర్,డా.ఒల్లాల మల్లేష్,గుంటుకు సనీల్,ఉసకోయిల నరేష్,సామల రాజు,కట్టకోల మల్లేష్,నాగుల కుమార్,పెగడ శంకర్,బూర్ల రమేష్,కట్కూరి శ్రీనివాస్,బొద్దుల ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చంద్రుపట్ల సునీల్ రెడ్డి

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని సెంటినరికాలనీలో సింగరేణి ఉద్యోగి బూర్ల సారయ్య ఇటీవలె గని ప్రమాదంలో మృతిచెందగా గురువారం రోజు వారి కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారి వెంట తొట్ల రాజు,పెద్దోళ్ళ ఐలయ్య,తిరుమల్,చక్రి,శ్రీకాంత్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగాను అనుసరించాలి

రామగిరి-ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సింగరేణి యాజమాన్యం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఉద్యోగులందరూ అనుసరించాలని జిఎం ఆర్జీ3 ఎన్.సుధాకర్ రావు,ఏపీఏ జిఎం కె.వెంకటేశ్వర్లు తెలియజేశారు.దీనిలో భాగంగా ఉద్యోగుల గృహాలపై 13 ఆగస్టు 2023 నుండి 15 ఆగస్టు 2023 వరకు పగలు,రాత్రి వేళల్లో కూడా జెండా ఎగురవేసి ప్రదర్శించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత జాతీయ జెండా దేశానికి గర్వకారణం అని భారతీయులు అందరూ గౌరవించే పతాకం జాతీయ జెండా అన్నారు.ఆ నిబద్ధతను శ్రద్ధా శక్తులతో నిర్వహించటం ప్రత్యేక భాధ్యత,అదేవిధంగా జాతీయ దినోత్సవాలు,ప్రభుత్వ వేడుకల్లో జాతీయజెండా ఎగురవేయడం జరుగుతుందన్నారు.

# రేషన్ కార్డులు ఇవ్వలేదు

### - గృహలక్ష్మి పథకానికి నోచుకునేది ఎలా
### - తహశీల్దార్‌కు మెమోరండం ఇచ్చిన సూర సమ్మయ్య



**పాలకుర్తి, ప్రభాతవార్త:** కెసిఆర్ ప్రభుత్వం మరోసారి బడుగు, బలహీన వర్గాల ప్రజలను మోసం చేసేందుకే గృహలక్ష్మి పథకాన్ని తెరపైకి తీసుకు వచ్చిందని మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, జిడి నగర్ సర్పంచ్, కేశోరాం సిమెంట్ కర్మాగారం కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర సమ్మయ్య అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు సూచన మేరకు ఆయన గృహలక్ష్మి పథకంపై పలు అభ్యంతరాలను లేవనెత్తుతూ గురువారం పాలకుర్తి తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌ను కలిసిన అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైనటువంటి వారికి రేషన్ కార్డు ఇవ్వలేదని, అలాంటి వారికి గృహలక్ష్మి పథకం ఏ విధంగా వర్తిస్తుందని ఆయన ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వకుండా ఇప్పుడు మూడు లక్షల రూపాయలతో ఇండ్లు కట్టిస్తామని చెప్పడం పట్ల ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మూడు లక్షల రూపాయలతో ఏ మేరకు ఇళ్ల నిర్మాణం జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. కుల, ఇతర ఆదాయం సర్టిఫికేట్లను ఈ పథకానికి జత చేయాలని చెప్పడంతో నిర్ణీత గడువులో ఏ విధంగా లబ్ధిదారులకు ఉపయోగపడుతుందని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వం కేవలం ఓట్లు దండుకోవడానికే ఈ పథకాన్ని తీసుకు వచ్చిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన ఈ పథకాన్ని మూడు లక్షల నుంచి 5లక్షలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు. గడువు తక్షణం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సొంత జాగలో ఇళ్లు కట్టుకున్న వారికి కూడా గృహ లక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే నిర్మాణంలో ఇండ్లకు కూడా ఈ పథకానికి వర్తింపజేసి, బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఆదుకోవాలని సూర సమ్మయ్య కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. అంతకు ముందు ఆయన పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులతో కలిసి తహశీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వచ్చారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన చురుకైన పాత్ర పోషిస్తున్న సూర సమ్మయ్యను ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు అభినందించారు. భవిష్యత్‌లో కూడా బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలవాలని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఉమ్మడి కన్నాల మాజీ సర్పంచ్ సూర సమ్మయ్య సతీమణి సూర సునీత, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాలకుర్తి నీటి సంఘం మాజీ అధ్యక్షులు తలారీ శంకర్, మాజీ సర్పంచ్ రావుల నారాయణ, మాజీ ఉప సర్పంచ్ శంకర్ నాయక్, గౌసియా బేగం, సంతపురి కనకయ్య, కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అమ్ముల కుమార్, యూత్ అధ్యక్షులు కోటేష్, దాడి పోచమల్లుతోపాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

## బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేసుకోవాలి

### - జిఎంలు ఆర్జీ3,ఏపీఏ



**రామగిరి-ప్రభాతవార్త:** సింగరేణి అధికారులు, ఉద్యోగులు బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేసుకోవాలని జిఎం ఆర్జీ3 ఎన్.సుధాకర్ రావు,ఏపీఏ జిఎం కె.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం బయోమెట్రిక్ హాజరు విధానాన్ని వారు ప్రారంబించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ ఐటీ విభాగము ఆదేశాల మేరకు జిఎం కార్యాలయంలో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని ప్రారంబించడం జరిగిందని అన్నారు.బయోమెట్రిక్ ద్వారా సమయపాలన అలవాటవుతుందని,ఇకనుంచి మ్యానువల్ హాజరు విధానాన్ని వేసుకోవడం ఉండదని పూర్తిస్థాయిలో బయోమెట్రిక్ ద్వారానే హాజరు నమోదు అవుతుందని, ఇట్టి విధానాన్ని అధికారులు,ఉద్యోగులు వినియోగి ంచుకోవాలని, ఏరియాలోని అన్ని విభాగాలలో బయోమెట్రిక్ హాజరు విధానం ఏర్పాటు చేసిన తర్వాత గనుల్లో కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. వారితో పాటు ఏరియా ఇంజనీర్ సీతారామం, డివైపిఎంలు కె.మారుతి, జి.శ్రీహరి,డిప్యూటీ మేనేజర్ ఐటి ఆర్. రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం గోదావరిఖనిలో గురువారం జరిగింది. ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామగుండంలో మహిళా కాంగ్రెస్ బలోపేతం కోసం ప్రతీ ఒక్క మహిళా కార్యకర్త సైనికునిలా పని చేయాలని, రానున్న రోజుల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## రుద్రంగి గ్రామంలో కేంద్ర బృందం పర్యటన



**రుద్రంగి, ప్రభాత వార్త:** స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా గురువారం రుద్రంగి మండల కేంద్రంలో కేంద్ర బృందం సభ్యులు పర్యటించారు. గ్రామాలలో పల్లె ప్రగతి పనులు, పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. పనుల నిర్వహణ బాగుందని కేంద్రం బృందం సభ్యులు అధికారులను, నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు వినీత, స్వచ్ఛ సర్వేక్షన్ సభ్యులు సురేష్, ఎంపిడివో శంకర్, ఎంపివో సుధాకర్, సర్పంచ్ తర్రె ప్రభలత, ఎపిఎం రాజు, కార్యదర్శి రాందాస్, నాయకులు తర్రె మనోహార్, పల్లి గంగాధర్, వెంకట లక్ష్మి, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# దేశ సమస్యలకు తెలంగాణ పరిష్కారం చూపుతుంది

### - జెపిఎస్, విఆర్‌ఏలను ఉద్యోగులుగా గుర్తించడం కెసిఆర్ గొప్ప మనసుకు నిదర్శనం
### - వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు




**సిరిసిల్ల బ్యూరో, ఆగస్ట్ 10, ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్ల సుపరిపాలనలో తెలంగాణ మోడల్ దేశ సమస్యలకు పరిష్కారం మార్గం చూపడంతో పాటు భవిష్యత్తు సమస్యలకు, సవాళ్లకు సమాదానాలు చూపుతుందని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 345 మంది విఆర్‌ఏల రెగ్యులరైజేషన్‌తో పాటు వారిని వివిధ శాఖలకు కేటాయించిన ఆర్డర్స్‌ను, 59 మంది జూనియర్ పంచాయితీ సెక్రటరీల రెగ్యులరైజేషన్ ఉత్తర్వులను ఎమ్మెల్యే రమేష్ బాబు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, ఎమ్మెల్యే సుంకే రవి శంకర్‌లు, అదనపు కలెక్టర్‌లు ఎన్ ఖీమ్యానాయక్, సత్యప్రసాద్‌లతో కలిసి అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ కొత్త పంచాయితీ రాజ్, మున్సిపల్ చట్టాలను సుపరిపాలన కోసం తెచ్చారని తెలిపారు. వీటితో పాటు విప్లవాత్మకమైన భూ సంస్కరణలు సిఎం తెచ్చారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే ప్రభుత్వం కొత్త పట్టా పాస్ పుస్తకాలను ఇచ్చిందన్నారు. 70 సంవత్సరాల క్రితం తమ తండ్రి చెన్నమనేని రాజేశ్వర్‌రావుతో పోరాటం చేసిన వ్యక్తులు కూడ సాదా బైనామా కింద కొనుగోలు చేసిన భూములకు తెలంగాణ ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందన్నారు. సమైఖ్య రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు భూ సమస్యల పరిష్కారం పట్ల ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించాయో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాకుండ రైతులకు పంట పెట్టుబడి సహాయంగా రైతు బందు పథకం కింద ఇప్పటి వరకు 73 వేల కోట్లను ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేసిందన్నారు. సమైఖ్య రాష్ట్రంలో తెలంగాణలో బోరు వేస్తే నీరు పడుతుందో లేదోననే దుస్థితి నుంచి స్వరాష్ట్రం తెలంగాణలో వడ్లను ఆరబోసేందుకు స్థలం లేని స్థితికి వచ్చుమన్నారు. రెవెన్యూ శాఖలో పని చేసిన వారికి లోతుపాతులు, మంచి చెడ్డలు కూలంకశంగా పరిశీలించే అలవాటు సహజంగానే ఉంటుందని రమేష్ బాబు అన్నారు. ఇతర శాఖలకు కేటాయించిన విఆర్‌ఏలు మంచి కనబరుస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు జిందం కళా చక్రపాణి, రామతీర్థపు మాదవి, ఎంపిపిలు, జడ్పీటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మభ్య పెడుతున్న ప్రభుత్వం

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేష్

**చందుర్తి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మభ్య పెడుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రం మహేష్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో గురువారం పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికెసిఆర్ తెలంగాణ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తూ డబుల్ బెడ్ రూం ఇల్లు ఇస్తామని చెప్పి ఇప్పుడు గృహలక్ష్మి పేరిట ఇంటికోసం దరఖాస్తు చేసుకోమనడం దారుణమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు, బిసి బంధు పేరిట తమ కార్యకర్తలకే డబ్బులు ఇచ్చుకొని, నిజమైన పేదలను పట్టించుకోవడం లేదని అన్నారు. రైతులకు పంట నష్టం ఇస్తానని చెప్పి ఇంత వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వానికి తెలంగాణ రైతులు గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్_య్య, మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, నాయకులు చిర్రం తిరుపతి, పెరుక గంగరాజు, ఎరువ మహేష్, మోతుకుపల్లి మధు తదితరులున్నారు.




## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆదివాసులకు హక్కు పత్రాలు అందిస్తాం

### - ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు



**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదివాసీలకు హక్కు పత్రాలు అందిస్తామని అదేవిదంగా రేషన్‌కార్డు లేని ప్రతి కుటుంబానికి రేషన్‌కార్డు అందిస్తామని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్బంగా ఆయన మంథని నియోజకవర్గంలోని మహాముత్తారం మండలం మాదారం గ్రామంలో బుధవారం రాత్రి ఆదివాసీలతో సంబరాలు జరుపుకుని అక్కడే పల్లెనిద్ర చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసుల జీవన విధానం ప్రాచీన సంస్కృతికి, సంప్రదాయాలకు నిలువుటద్దంలా ఉంటుందన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో పోడు భూముల చట్టం తీసుకవచ్చి వేలాది మంది ఆదివాసీ బిడ్డలకు భూమిహక్కు పత్రాలు అందించటం జరిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదివాసీ బిడ్డలకు అన్నివిధాలుగా అండగా ఉండేవిధంగా ప్రభుత్వం పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్బంగా ఆదివాసీ బిడ్డల బాగోగులను అడిగి తెలసుకున్నారు. అనంతరం మాదారం గ్రామంలోనే గిరిజనులతో పాటు ఆయన పల్లెనిద్ర చేశారు. ఆయన తో పాటు భూపాలపల్లి జిల్లా డిసిసి అద్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా వరల్డ్ లయన్ డే ఉత్సవ్



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో గురువారం ఉత్సాహంగా నిర్వహించినటువంటి వరల్డ్ లయన్ డే ఉత్సవ్‌కు ముఖ్యఅతిధిగా హాజరై, మాట్లాడుతూ.. జంతువులలో సింహానికి ప్రత్యేక స్థానం ఉన్నదని, సింహన్ని అడవికి రాజుగా పిలుస్తారని అన్నారు. బిగ్ క్యాట్ రెస్క్యూ సంస్థ వారు ప్రత్యేకంగా కార్యచరణాన్ని ప్రకటించి జంతువులకు కావాల్సిన నిధులు కేటాయిస్తూ జంతువుల శాతాన్ని పెంచుతుందని, వాటికి కావాల్సిన వనరులను అందిస్తూ చేయూతనిస్తున్నారని, ముఖ్యంగా సింహాలను కాపాడుతూ వాటి శాతాన్ని పెంచడంలో కూడా విజయవంతులయ్యారని తెలియజేశారు. ప్రభుత్వం దృష్టికి పలు జంతువుల సమస్యలను వివరిస్తూ ఆపన్నహస్తం అందించాలని కోరారు. నేడు ప్రపంచంలో లక్షకు పైగా సింహాలు ఉన్నాయని, వాటి పరిరక్షణనే నేడు చాలా ముఖ్యంగా ఉంటుందని గుర్తుచేస్తూ ప్రతి ఒక్కరు వాటికి ఎటువంటి హాని కలిగించకూడదని, వాటి శాతాన్ని పెంచి ప్రకృతిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు చాలా ఆకట్టుకున్నాయి. అదేవిధంగా వాటిని అన్నింట నుండి కాపాడుతామని విద్యారులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుడు తమ్మిశెట్టి మల్లయ్యకు కన్నీటి వీడ్కోలు

- ఫోన్‌లో కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ బండి సంజయ్
- ఘన నివాళులు అర్పించిన బీజేపీ జిల్లా నేతలు



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు తమ్మిశెట్టి మల్లయ్య మృతి సందర్భంగా గురువారం మక్తపెల్లిలో జరిగిన అంతిమయాత్రకు కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. గత 30 ఏళ్లుగా పార్టీలో నిబద్ధత కలిగిన కార్యకర్తగా పనిచేసి మండలంలోని అన్నీ రాజకీయ పార్టీల నాయకులతో సత్సంబంధాలు కలిగిన వ్యక్తిగా పేరు సంపాదించుకొన్నాడని, అంతిమయాత్రలో పాల్గొన్నవారు గుర్తు చేసుకున్నారు. ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ తమ్మిశెట్టి మల్లయ్య మృతి పట్ల విచారాన్ని వ్యక్తం చేసి వారి కటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎంపీ బండి సంజయ్ చరవాణి ద్వారా మల్లయ్య కుమారుడిని పరామర్శించి, మనోధైర్యాన్ని అందించారు. రాష్ట్ర నాయకులు పోల్సాని సుగుణాకర్ రావు, బాస సత్యనారాయణ, మీస అర్జున్ రావు, జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం వాసుదేవారెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, తిమ్మాపూర్, గన్నేరువరం మండల పార్టీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, నగునూరి శంకర్, మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ల్యాగుల వీరారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తుమ్మనపెల్లి శ్రీనివాస్‌రావు, దన్నమనేని నర్సింగారావ్, రాజేశ్వర్‌రావ్, గాండ్ల శ్రీనివాస్, సిపిఐ మండల అధ్యక్షులు బోయిని తిరుపతి, కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మార్క మొండేశం, వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు, రాజకీయ పార్టీల నాయకులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

- 350 కోట్లతో మండలాభివృద్ధి

**వేములవాడ ప్రభాతవార్త:** ప్రతి కార్యకర్తకు టిఆర్ఎస్‌పార్టీ అండగా ఉంటుందని వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు అన్నారు. 350 కోట్లతో మండలాల అభివృద్ధి జరిగిందన్నారు. వేములవాడ రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం చెక్కపల్లి గ్రామంలో ఎమ్మెల్యే అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ పార్టీ ఏ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలు కలిసి కట్టుగా, సమిష్టిగా విజయవంతం చేసస్తున్న అందరికి దన్యవాదాలు తెలిపారు. పార్టీ ఎన్నోరకాల సర్వేలు చేసిందని అన్ని సర్వేలలో గెలుపులో మనమే ముందున్నమని తెలిందని అన్నారు. రానున్న రోజుల్లో ప్రతిష్టాత్మకంగా ప్రతి వ ంద మందికి ఒక బూత్ కమిటిని వేసుకుందామని దానికి పార్టీ నాయకులు కార్యకర్తలు సమాయత్తం కావలన్నారు. ప్రతి గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలైన రైతుబంధు, రైతుబీమా, దళితబంధు, బిసి బందు, మైనార్టీ బంధు, కళ్యాణలక్ష్మి, రుణమాఫీ, ఆరోగ్య శ్రీ, సిఎంఆర్ఎఫ్, కెసిఆర్ కిట్, కంటివెలుగు, కళ్యాణ లక్ష్మి, మహిళా గ్రూపులకు వడ్డీ లేని రుణాలు, కుల సంఘాల భవనాల నిర్మాణాలు, మత్స్యకారులకు చేపల పంపిణి గీత కార్మికులకు ఆర్థిక సహాయం, వైకుంఠదామాలు, క్రీడా ప్రాంగాణాలు, ఆర్టీసి ఉద్యోగస్తుల విలీనం ఇలా ఎన్నో కార్యక్రమాలను ప్రజలకు తెలిసేలా పార్టీ యంత్రాంగం కృషి చేయాలని అన్నారు. రానున్న వంద రోజులు మనకు కీలకమని ఇప్పుడే పార్టీ యంత్రాంగం బలంగా ఉండాలనిఅన్నారు. ప్రతి గ్రామంలో పార్టీ సమావేశాలు జరగాలని అన్నారు. రానున్న రోజుల్లో అన్ని పథకాలను పారదర్శకంగా ఎంపిక చేస్తామని అన్నారు. దేశంలో ఎక్కడా జరగనిసంక్షేమ పథకాలు తెలంగాణలో జరుగుతున్నాయని దేశంలో తెలంగాణాదర్‌వంగా ఉందని అన్నారు. రాష్టంలో ఆదాయం



గణనీయంగా పెరిగిందని అన్నారు. అతిత్వరలో సిఎం మన జిల్లాకు వస్తారని పేర్కొన్నారు. సూర్యోదయం, సూర్యాస్తమయం ఎలాగో కేసిఆర్ మూడవ సారి సిఎం కావడం తథ్యమన్నారు. ఏ ఆపద వచ్చిన ప్రతి కార్యకర్తను ఆదుకుంటామని అన్నారు. పార్టీలో క్రమశిక్షణ చాలా ముఖ్యమని వేములవాడ నియోజకవర్గం క్రమ శిక్షణకు మారుపేరని, రమేష్‌బాబుని వారి వెనుక ఉన్న సైన్యాన్ని ఎవరు బదనాం చేయలేరని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా విచ్చేసిన జిల్లా పార్టీ అద్యక్షులు తోట ఆగయ్య మాట్లాడుతూ మంత్రి కెటిఆర్ ఆద్వర్యంలో జిల్లా టిఆర్ఎస్ పార్టీ పటిష్టంగా ఉందని, అభివృద్ధిలో ముందుందని ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చిన గెలుపు మ నదేనని సిఎం కెసిఆర్ ఆద్వర్యంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు చేరుతున్నాయనిఅన్నారు. వాటిని తెలియ పర్చవల్సిన బాద్యత మనందరి బాద్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ యేషవాణి, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ బాలరెడ్డి, ఫ్యాక్స్ చైర్మెన్ ఏనుగు తిరుపతి రెడ్డి, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, మాజీ మార్కెట్ చైర్మెన్‌గడ్డం హన్మండ్లు, పార్టీ మండల అద్యక్షులు గోస్కుల రవి, సర్పంచులు, ఎంపిటిసిలు, అన్ని గ్రామాల పార్టీ అద్యక్షులు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# పోరండ్ల ,మక్తపల్లిలో తొలిపపొద్దు

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ గ్రామాల్లో పొద్దు కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్నారు.గురువారం తిమ్మాపూర్ మండలం పోరండ్ల,మక్తపల్లి గ్రామాల్లో పర్యటించారు.పాదయాత్రగా వెళ్తూ స్దానికులతో ముచ్చటించారు,ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు.తెలంగాణ వచ్చిన తర్వాతనే పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని, పంటలు బాగా పండుతన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో ప్రతి ఎకరానికి సాగనీరు అందుతుందని తెలిపారు.అనంతరం మక్తపల్లి గ్రామానికి చెందిన బీజెపి నాయకుడు తమ్మిశెట్టి మల్లయ్య,పోరండ్ల గ్రామానికి చెందిన బిఆర్‌స్‌నాయకుడు రెడ్డి తిరుపతి రెడ్డి తల్లి వజ్రమ్మ ఇటీవల మృతి చెందగా ఆయా కుటుంబాలను పరామర్శించి తమ సానుభూతి తెలిపారు.తర్వాత పర్లపల్లికి వెల్లి బీఆర్ఎస్ సీనీయర్ నాయకుడు చిందం చంద్రమౌళి ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పిటల్‌లో చికిత్స ఇంటికి రావడంతో ఎమ్మెల్యే రసమయి పరామర్శించారు. ఆరోగ్యపరిస్దితిఅడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్స్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,మండల అద్యక్షులు రావుల రమేష్,ఉప సర్పంచ్ కిన్నెర సతీష్,గ్రామ శాఖ అద్యక్షులు అశోద శ్రీనివాస్,సింగిల్ విండో డైరెక్టర్ ఎల్లలా రమణారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## కరీంనగర్ వార్త

# మద్యం త్రాగి వాహానం నడిపితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయబడుతుంది

- డ్రంక్‌డ్రైవ్‌లో పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన ట్రాఫిక్ ఏసీపీ మహ్మద్‌సర్వర్



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ సిపి ఎల్.సుబ్బారాయుడు ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ మహ్మద్ సర్వర్ ఆధ్వర్యంలో గురువారం డ్రంక్ డ్రైవ్ కేసులలో దొరికిన 74 మంది వ్యక్తులకు వారి కుటుంబసభ్యుల సమక్షంలో కరీంనగర్ ట్రాఫిక్ స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మద్యం త్రాగి వాహనం నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున దాని వల్ల వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడే వకాశం ఉంది కనుక వారి కుటుంబ సభ్యులకు మద్యం త్రాగి వాహనాలు నడిపితే ప్రమాదాలు ఏవిధంగా జరుగుతాయో వారికి వివరించడం జరిగింది. మద్యం త్రాగి వాహనం నడిపినతో కోర్టు ఆదేశాల మేరకు వారి యొక్క డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయబడుతుందని, జైలు శిక్ష అనుభవించవలసి ఉంటుందని, ఈ సంవత్సరం ఇప్పటివరకు 18 మంది వ్యక్తులకు జైలు శిక్ష పడిందని, కావున ఒకవేళ త్రాగి ఉంటే డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్ళకుండా ఆటోలలో వెళ్లాలని, దాని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదని ట్రాఫిక్ ఏసీపీ మహ్మద్ సర్వర్ హెచ్చరించారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పర్స రమేష్ పాల్గొన్నారు.

# బహుజన రాజ్యంలో అన్ని ప్రభుత్వ కాంట్రాక్ట్‌లలో 25 శాతం కాంట్రాక్టులు యువతకే కేటాయిస్తాం

- బిఎస్పి పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ దాసరి ఉష

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** ప్రభుత్వ కాంట్రాక్ట్ పనులను 25 శాతం యువకులకే ఇస్తామని డిఎస్పి పెద్దపల్లి ఇంచార్జ్ దాసరి ఉష అన్నారు. గురువారం కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన గ్రామ రజకసంఘ అధ్యక్షులు తుంగల్లపల్లి శ్రీనివాస్,సంఘ ఉపాధ్యక్షులు గూడెపు లక్ష్మీరాజం,సభ్యులు తుంగల్లపల్లి రాజయ్య,నేరెళ్ల శ్రీనివాస్, తుంగల్లపల్లి వెంకటేశం,నేరెళ్ల పోశాలు,తుంగల్లపల్లి మొండయ్య, దండు సతీష్,నేరెళ్ల రాజేశం,వనపర్తి రమేష్,జంగంపల్లి తిరుపతి, దండు సంపత్, నేరెళ్ల రాజయ్య,హరీష్, మహేష్, యువకులు, మహిళలు,కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షులు కుమ్మరికుంట రవికుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎతుత్న బహుజన్ సమాజ్‌పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఎస్సి నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి ఉష పాల్గొని వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. స్థానికులు మాట్లాడుఎతూ ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం వల్ల రజకులకు ఒరిగిందేమీ లేదని వాపోయారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ నిన్న జరిగిన బహుజన విద్యార్థి గర్జన సభలో నిరుద్యోగుల కోసం రానున్న బహుజన రాజ్యంలో ప్రతి ఒక్క నిరుద్యోగులకు ఉద్యోగాలు,ఉపాధి కల్పించేఆలా ఒక చట్టాన్ని తీసుకొస్తామని,అలాగే పేపర్ లీకేజ్ చర్యలకు పాల్పడినట్లయితే జీవిత ఖైదిగా పరిగణిస్తామని,అన్ని ప్రభుత్వ కాంట్రాక్టులలో 25 శాతం వరకు యువతకు కాంట్రాక్టులు ఇస్తామని బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించినట్లు తెలిపారు. పార్టీ కండువా కప్పుకొని పార్టీ కోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ పూరెళ్ళ స్వప్నగౌడ్,పెద్దపల్లి అసెంబ్లీ కోశాధికారి ఎండి రియాజ్,కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షులు కుమ్మరిగుంట రవికుమార్,మండల కార్యదర్శి కొర్రె కిరణ్,కాల్వశ్రీరాంపూర్ గ్రామ మహిళా కన్వీనర్ కుమ్మరికుంట శారధ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 24 గంటల లోపే చైన్ స్నాచర్లను పట్టుకున్న పోలీసులు

**- దొంగతనాల నియంత్రణకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి - జగిత్యాల డిఎస్పి వెంకట స్వామి**

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల క్రాస్ రోడ్ వద్ద నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలో బంగారు గొలుసును లాక్కెళ్ళిన ఇద్దరు చైన్ స్నాచర్లను మల్యాల పోలీసులు 24 గంటలలోపే పట్టుకున్నారు. ఈ మేరకు జగిత్యాల డిఎస్పి ఎన్. వెంకటస్వామి మల్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సర్వపూర్ గ్రామానికి చెందిన పొన్నం రాజవ్వ ఆటోలో దిగి తన కూతురు ఇంటికి నడిచి వెళ్తుండగా నీలిరంగు యాక్టివా స్కూటిపై ఇద్దరు వ్యక్తులు వచ్చి ఆమె మెడలోని బంగారు గొలుసును ఎత్తుకెళ్ళారని తెలిపారు. దీంతో జిల్లా పోలీస్ కమాండ్ కంట్రోల్ ద్వారా అలర్ట్ చేపట్టి సిసి ఫుటేజీలను సేకరించి జిల్లా నలుమూలల ప్రత్యేక తనిఖీలు నిర్వహించి మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్ ఆధ్వర్యంలో 3 ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానంతో చైన్ స్నాచింగ్ కు పాల్పడ్డ మండలంలోని సర్వపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి అనిల్ (35), బాసూజీ అనిల్ (32) లను గురువారం కొండగట్టు బస్టాండ్ వద్ద పట్టుకుని అరెస్టు చేసినట్లు డిఎస్పి వెంకటస్వామి తెలిపారు. ఈ మేరకు నిందితుల వద్ద దొంగలించిన 15 గ్రాముల బంగారు గొలుసు తో పాటు వారు వినియోగించిన యాక్టీవా వాహనం, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు పంపుతున్నట్లు తెలిపారు. చైన్ స్నాచింగ్ నిందితులను పట్టుకోవడంతో కృషి చేసిన సిఐ కోటేశ్వర్ తో పాటు ఎస్ఐ అశోక్ లను కానిస్టేబుల్ రాజేందర్, సంతోష్‌లను అభినందించారు. దొంగతనాలు, నేరాల నియంత్రణకు చైన్ స్నాచింగ్, ప్రమాదాలు వంటి ఇతరత్రా సంఘటనలు జరిగినప్పుడు వెంటనే బాధితులకు సత్వర నయం జరిగేందుకు సిసి కెమెరాలు ఎంతో తోడ్పడతాయని, నిందితులను పట్టుకోవడానికి టెక్నాలజీ పరంగా పోలీస్ శాఖ తీవ్రంగా కృషి చేస్తుందని, గ్రామాల్లో సైతం ఇండ్ల ముందు సిసి కెమెరాలు పెట్టుకోవడం మంచిదని, వ్యాపార సంస్థలు కూడా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మోసాలకు నేరాలకు పాల్పడే ముఠాలు టెక్నాలజీని అడ్డం పెట్టుకుని ప్రజలను సైబర్ మోసం కు గురి చేస్తున్నారని, ప్రజలు కూడా టెక్నాలజీ సద్వినియోగం చేసుకుని తమకు రక్షణతో పాటు నిందితుల పట్టుకోవడానికి కూడా ఎంతో ఉపకరిస్తాయని డిఎస్పి వెంకటస్వామి తెలిపారు. ఈ సమావేశంలో సిఐ కోటేశ్వర్ తో పాటు మల్యాల ఎస్ఐ తీగల అశోక్, కుమారస్వామి, కొడిమ్యాల ఎస్ఐ వెంకట రావు పాల్గొన్నారు.

# ఈటల జమున జన్మదినం సందర్భంగా అయ్యప్ప స్వాములకు బిక్ష

జమ్మికుంట, ప్రభాత వార్త:



మాజీ మంత్రి, బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటి చైర్మన్, హుజురాబాద్ శాసన సభ్యులు ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున జన్మదినం సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ఆధ్వర్యంలో గురువారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రతి మగాడి విజయం వెనుక ఒక స్త్రీ ఉంటుందనే నానుడికి నిలువెత్తు నిదర్శనం ఈటల జమున అని, ఈటల రాజేందర్ ప్రతి విజయంలో జమున పాత్ర ఎంతగానో ఉంటుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమానికి జమున వెన్నుదన్నుగా నిలిచారని, ఉద్యమంలో జైలుకు పోయిన ఎంతోమంది విద్యార్థులను సొంత డబ్బులు ఇచ్చి విడిపించి వారికి మనోధైర్యం ఇచ్చారని సంపత్ రావు కొనియాడారు. అలాంటి గొప్ప వ్యక్తి పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావుతో పాటు జమ్మికుంట పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు జీడి మల్లేష్, ఇల్లందకుంట బిజెపి మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, జమ్మికుంట పట్టణ ఉపాధ్యక్షులు ఎదులాపురం అశోక్, పట్టణ కార్యదర్శి రావుల శ్రీనివాస్, ఎగ్గటి హరీష్, సామల వెంకట్ రెడ్డి, ఎర్రబెల్లి ఆదిత్య రావు, అయ్యప్ప గురు స్వాములు, చిరుమల్ల జయందర్ గురు స్వామి, సామల ప్రతాప్ రెడ్డి, గురుస్వామి, బోనగిరి రాజేందర్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దళిత మోర్చా ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

జమ్మికుంట, ప్రభాత వార్త:

బిజెపి జమ్మికుంట దళిత మోర్చా అధ్యక్షుడు శనిగరపు రవి ఆధ్వర్యంలో దళితులపై బిఆర్ఎస్ ఎంఐఎం గుండాల దాడులకు నిరసనగా బిఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయాలని బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు బాష పిలుపు మేరకు గురువారం బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ దిష్టిబొమ్మ స్థానిక గాంధీ చౌరస్తాలో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, జిల్లా ఎస్సి మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... హైదరాబాద్ లోని మలక్ పేట్‌లో సోలంకి విజయ్‌శ్రీమతిని ఎంఐఎం పార్టీకి చెందిన గుండాలు వేదిస్తే పోలీసులు కేస్ కూడా పెట్టని కారణంగా మనస్థాపానికి గురై విజయ్ పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని మృతి చెందాడని వీటి మీద వెంటనే స్పందించాలని వారికి తగిన న్యాయం చేయాలని దళితుల పట్ల వివక్ష చూపుతున్న ఈ బిఆర్ఎస్ పార్టీకి రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శనిగరం రవి, ఇల్లందుల



శ్రీనివాస్, ఠాకూర్ రాకేష్, ఎనగణమండ్ల రామస్వామి, కల్లెపల్లి రమేష్, చిలువేరు రమేష్, ఎండి. అఫ్రోజ్, మారపల్లి అన్నపూర్ణ, చానగొండ రాజు, ఎండి. షబ్బీర్, పూదరి వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గోపాల మిత్రల గోడు... పశు సంవర్ధక శాఖలో విలీనం చేయాలని వేడుకోలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మూగ జీవితాలకు సత్వరం వైద్య సేవలందించాలన్న లక్ష్యంతో ఏర్పాటైన గోపాల మిత్ర వ్యవస్థ గోడు ప్రభుత్వానికి పట్టడం లేదని తెలంగాణ గోపాల మిత్ర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడెత్తుల సదయ్య, జిల్లా అధ్యక్షులు పెద్ది సమ్మయ్య అన్నారు. గత 23 సంవత్సరాలుగా పశుగణాభివృద్ధి సంస్థ టిఎస్ ఎల్‌డిఎ కింద విధులు నిర్వహిస్తున్న గోపాల మిత్ర కార్మికులను పశు సంవర్ధన శాఖలో విలీనం చేసి ఆ శాలో అటెండర్లుగా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తమ న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం ఆమోదించాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టరేట్ కరాల్యాలయంలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌లకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 23 ఏళ్లుగా క్షేత్ర స్థాయిలో పాడి రైతులకు సేవలందించడంతోపాటు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ, సామాజిక కార్యక్రమాల్లో సైతం గోపాల మిత్రులు భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. పశుగణనాభివృద్ధి సంస్థ నుంచి పశు సంవర్ధన శాఖలో విలీనం చేసి, ఆశాలో అటెండర్లుగా నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గోపతి ప్రవీణ్, నాయకులు తిరుమల రాజేష్, కల్వల శ్రీనివాస్, ఉమా మహేష్, రాములు, మల్లేష్, శ్రీనివాస్, కోడం రఘు, చంద్రయ్య, తిరుపతి, కుమార్ తదితరులున్నారు.

## హుజూరాబాద్ వార్త

# మల్యాల తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన మునిందర్

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం నూతన తహశీల్ధార్ గా పి. మునిందర్ ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్‌లో విధులు నిర్వహించిన మునిందర్ జగిత్యాల జిల్లాకి అలట్ కాగా ఈ మేరకు మునిందర్ ను మల్యాల తహశీల్ధార్ గా నియమించారు. దీంతో ఆయన గురువారం మల్యాలలో బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్ధార్ మునిందర్ కు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరు పతి, సీనియర్ అసిస్టెంట్ రాజేందర్ రావు, జూనియర్ అసిస్టెంట్ నరేందర్ తో పాటు కార్యాలయ సిబ్బంది, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# సీఈఐఆర్ యాప్ ద్వారా పొగొట్టుకున్న సెల్ ఫోన్ అందించిన పోలీసులు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం మానాల గ్రామానికి చెందిన బుదారపు గంగాధర్ అనే యువకుడు గత వారం రోజుల క్రితం తన సెల్ ఫోన్ ను పొగొట్టుకున్నారు. ఈ మేరకు పోలీసులు ఆశ్రయించగా పొగొట్టుకున్న ఫోన్ ఆచూకి తెలుసుకునేందుకు ప్రవేశపెట్టిన సిఈఐఆర్ యాప్ ద్వారా పోలీసులు అట్టి సెల్ ఫోన్ ను ఆచూకీ కనుగొన్నారు. ఈ మేరకు అట్టి సెల్ ఫోన్ ను గురువారం బాధితుడు గంగాధర్ కి మల్యాల సర్కిల్ కార్యాలయంలో సిఐ బిల్లా కోటేశ్వర్ ఆధ్వర్యంలో మల్యాల ఎస్ఐ తీగల అశోక్ అందజేశారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవాపురం 15వ వార్డు కౌన్సిలర్ పాతకాల రమేష్ తండ్రి నర్సయ్య ఇటీవలి కాలంలో మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కేశవాపూర్ గ్రామానికి వెళ్ళి 15వ వార్డు కౌన్సిలర్ పాతకాల రమేష్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారికి ధైర్యం చెప్పి మనోధైర్యాన్ని కల్పించారు. మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జడ్పిటిసి శ్రీరామ్ శ్యాం, కౌన్సిలర్ తిరుపతి రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 9వ వార్డులో ఎల్ఈడి బల్బుల పంపిణీ

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో గురువారం శుక్రవారం రెండు రోజులు బడి దగ్గర, సబ్సిడీ మీద 3 సంవత్సరాల వారంటీతో ఎల్ఈడీ బల్బులు ఇవ్వడం జరుగుతుందని 9వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము తెలిపారు. కావున గ్రామ ప్రజలు కరెంటు బిల్లు కట్టిన చిట్టి 4వ నెల నుండి ఈనెల వరకు ఏదైనా ఒక చిట్టితో పాటు రూ. 125 తీసుకుని 5 నాణ్యమైన ఎల్ఈడీ బల్బులు పొందగలరని తెలిపారు. సమయం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే అవకాశం ఉంటుందని గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లోపాయికారి ఒప్పందమే సింగరేణి ప్రైవేటీకరణ

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకున్న లోపాయికారి ఒప్పందం ఫలితంగానే సింగరేణి కాలరీస్ సంస్థలో ప్రైవేటీకరణ, బహిరంగ వేలం అనే తతంగం నడుస్తుందని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం అసెంబ్లీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ తీవ్రమైన అభియోగం చేశారు. రానున్న కాలంలో సింగరేణి కార్మికులు, ఆ రెండు కార్మిక సంఘాలకు తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. గురువారం ఉదయం గోదావరిఖని 2వ నెంబర్ బొగ్గు గనిలో ఏర్పాటు చేసి సింగరేణి కార్మిక ఆశీర్వాద యాత్రలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. 2015వ సంవత్సరంలో కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ భాజాపా ప్రభుత్వం పార్లమెంట్‌లో పెట్టిన ఎంఎండిఆర్ఏ బిల్లుకు అప్పటి టిఆర్ఎస్ ఎంపీలు మద్ధతుగా ఓట్లు వేసి, చప్పట్లు కొట్టలేదా అని ఇప్పటి టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులను ముఖ్య నాయకులను ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి కార్మికుల కష్టార్జితంతోనే ఇక్కడ మెడికల్ కాలేజీ ప్రారంభం అయ్యిందని, కానీ ఇక్కడి ఎమ్మెల్యే చేతకాని తనం వల్ల ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి తీసుకు రాలేకపోను, గత రెండో రోజుల క్రితం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో పూర్తిగా అవాస్తవాలు, అబద్ధాలను మాట్లాడి ఇక్కడి కార్మికులను మరొక్కసారి మభ్య పెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నాడే తప్పా, కార్మికులకు పెద్దగా ఒరగ బెట్టింది ఏమీ లేదని విమర్శిస్తూ, దివంగత నేత డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో కార్మికుల కష్టార్జితంతో సింగరేణి సంస్థ లాభాల్లో కొనసాగి, వారికి లాభాల వాటా కూడా ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా ఎంఎండిఆర్ 2015 యాక్ట్ అమలులోకి రావడానికి బి(టి)ఆర్ఎస్ ఎంపీలే మద్ధతు పలికారన్న కనీస విషయ పరిజ్ఞానం లేకుండా మాట్లాడారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కవ్వడం వల్లనే సింగరేణిలో ప్రైవేటీకరణ వైపు అడుగులు పడుతున్నాయని, రానున్న రోజుల్లో విజ్ఞులైన కార్మిక సోదరులు భాజాపా, భారాసా ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్ధతు తెలిపిన తనను ఎమ్మెల్యేగా అధిక మెజారిటీతో గెలిపించాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, బిసి సెల్ అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు, మైనారిటీ సెల్ అధ్యక్షులు, మహిళా, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

# కార్మికులతోనే భాజాపా ఉంటుంది

గోదావరిఖని, ప్రభాతవార్త.



కార్మిక వర్గంతోనే భారతీయ జనతా పార్టీ ఉంటుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ అన్నారు. గురువారం ఆయన బాయిబాట కార్యక్రమంలో భాగంగా సింగరేణి కాలరీస్ సంస్థ ఆర్జీ 1 డివిజన్‌లోని జిడికె 1వ ఇంక్లయిన్ గనిలో గేట్ మీటింగ్ ఏర్పాటు చేసి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. బిజెపి పార్టీ సింగరేణి కార్మికులకు ఎప్పుడూ వ్యతిరేకం కాదని, నరేంద్ర మోడీ కార్మికుల సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకు వచ్చి, దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలియజేశారు. రామగుండం నియోజక వర్గంలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించానని, రోడ్లు, డ్రైనేజీలు, గోదావరి నదిలో 20 బోర్లు వేసి 24గంటల రామగుండం నియోజక వర్గం ప్రజలకు, సింగరేణి కార్మికులకు దాహాన్ని తీర్చానని ఆయన తెలిపారు. గోదావరి నదిలో డ్రైనేజ్ మురుగు నీరు కలిసి రోగాల భారీన పడకుండా, మురుగు నీటి శుద్ధి కేంద్రం కట్టించి డ్రైనేజీ వాటర్ ఫిల్టర్ చేసి గోదావరి నది కలుషితం కాకుండా ఉండేలా ప్రాజెక్ట్ సిద్ధం చేసి నిధులు మంజూరు చేయించానని ఆయన వివరించారు. ప్రజల సౌకర్యార్థం కూరగాయల మార్కెట్ కట్టించానని, మున్సిపల్ కార్పొరేషన్ బిల్డింగ్ కట్టించానని సోమారపు సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సీనియర్ నాయకులు ములుగూర్ వీరయ్య, బిజెపి రామగుండం నియోజక వర్గం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు క్రిష్ణ ముదిరాజ్, సోమారపు లావణ్య అరుణ్ కుమార్, కోదాటి ప్రవీణ్, మండల అధ్యక్షులు పత్తి సంజీవ్, మంచికట్ల బిక్షపతి, సాగి కిషన్ రావు, కార్యక్రమంలో సింగరేణి కార్మికులు, బిజెపి నాయకులున్నారు.

# సనుగుల అటవీ ప్రాంతంలో ప్రభుత్వ భూమి చదును

**- పచ్చని చెట్లపై గొడ్డలి వేటు**



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం సనుగుల అటవీ ప్రాంతంలో ప్రభుత్వ భూమిని గంగిరెద్దుల కాలనీవారు యంత్రాలతో చదును చేసేందుకు విలువైన టేకు కలపను నరికివేశారు. నరేంగల్ పరుపు అటవీ ప్రాంతంలో సుమారు 30 ఎకరాల వరకు భూమిని చదును చేసేందుకు యంత్రాల ద్వారా విలువైన టేకు కలపను కోసి భూమిని చదును చేస్తున్నారు. విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని అడ్డుకొనేఉ యంత్రం చేయగా, తమపైనే దాడికి యత్నిస్తున్నారని తెలిపారు. ఈ విషయమై అటవీ శాఖ సెక్షన్ అధికారి రాఘవేందర్ రావు మాట్లాడుతూ గత 15 రోజుల క్రితం సనుగుల గ్రామానికి చెందిన గంగిరెద్దుల వారు అటవీ భూమి చదును చేశారన్న విషయం తెలుసుకున్న తాము వేములవాడ రేంజ్ ఆఫీసర్, సిబ్బందితో కలిసి అడవీ సందర్శనకు రాగా, దాదాపు 100 మంది గంగిరెద్దుల వారు తమను అడ్డగించారని, తమ వద్దనున్న కుక్కలతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. అడవీని చదును చేసుకుంటే గిరిజనుల లాగానే తమకు పోడు భూముల పట్టాలు వస్తాయేమోనని అపోహాలో గంగిరెద్దుల వారు ఈ విధంగా చేస్తున్నారని, ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని అన్నారు. స్థానిక తహశీల్దార్, పోలీసుల సహకారంతో అటవీ భూమిని చదును చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏది ఏమైనా గంగిరెద్దుల వారు పెద్ద ఎత్తున అటవీ భూమిని చదును చేశారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మంథనికి చెందిన సీతారామా సేవా సథన్ వారు గురువారం నోట్ బుక్స్ పంపిణీ చేశారు. విద్యా ర్థులు కష్టపడి చదివి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని వారు సూచించారు. ఉచితంగా నోట్ బుక్స్‌ను అందించినందుకు మంథనికి చెందిన సీతారామా సేవా సథన్ వారికి విద్యార్థినీ, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షేక్ లయక్ అలీ, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ జివిఎన్ రావు, బన్షి, జయ, రాజేశం, లింగమూర్తి, డాక్టర్ జి.చంద్రమౌళి, జెరూష, రుక్మ, పూర్ణ చందర్, శ్రీనివాస్, రాజనర్సు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైన్ షాప్ టెండర్లపై అవగాహన సదస్సు

**- ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్రంలో నిర్వహించబడుతున్న మద్యం దుకాణాల టెండర్ల గురించిన అవగాహన సదస్సును పెద్దపల్లి పట్టణంలోని కూనారం రోడ్డు వద్ద గల అకేషన్ రెస్టారెంట్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. ఆసక్తి గల రైస్ మిల్లర్లు, ఇటుక బట్టీల యాజమానులు, వస్త్ర వ్యాపారులు, సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, బ్యాంకర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు, సివిల్ కాంట్రాక్టర్లు, సింగరేణి కాంట్రాక్టర్లు, ఎన్టీపీసీ కాంట్రాక్టర్లు, పెట్రోల్ పంప్ ఓనర్లు, ఫంక్షన్ హాల్ ఓనర్లు, ఇతర వ్యాపారస్తులు, ఆసక్తి గల ప్రజలు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.




# వ్యాస రచన, డ్రాయింగ్, ఉపన్యాస పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా సింగరేణి సెక్టార్ 3 పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాస రచన, ఉపన్యాస పోటీలను గురువారం నిర్వహించారు. పోటీలకు అఫిషియేటింగ్ జిఎం కె.శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఐ ఫలితాలలో ఉద్యోగం సాధించిన శ్రీకాంత్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మండలంలోని సాంబయ్యపల్లె గ్రామానికి చెందిన లంక దాసరి సుభద్ర కొండయ్య కుమారుడు లంకదాసరి శ్రీకాంత్ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఎస్ఐ ఫలితాలలో మొదటి ప్రయత్నంలోనే ఎస్ఐగా ఉద్యోగం సాధించాడు. బిజెపి నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ వారి ఇంటికి చేరుకుని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగం సాధించిన లంక దాసరి శ్రీకాంత్‌ను, తల్లిదండ్రులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పొన్నం మణికాంత్ గౌడ్, బొమ్మ శ్రీహరి, గొడిశెల రాజశేఖర్, మొలుగూరి సాయిదీప్, గుర్రం దినేష్, మేకల రవితేజ, చెల్కల శ్రీనివాస్ రెడ్డి, లంక దాసరి చంద్రయ్య, శంకర్, రాజు, దర్శన్ తదితరులున్నారు.

# ముదిరాజుల బంధు ప్రభుత్వం ప్రకటించాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



ప్రభుత్వం ముదిరాజులను ఆదుకోవాలని, ముదిరాజ్‌లకు 10 లక్షల చొప్పున ఒక్కొక్కరికి అందించి ముదిరాజుల బంధు ప్రకటించాలని పెద్దపల్లి జిల్లా మత్స్య శాఖ సహకార సంఘం చైర్మన్ కొలిపాక నర్సయ్య అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ముదిరాజుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ముదిరాజుల్లో రాజకీయంగా వెనక బడ్డారని, ప్రభుత్వం ముదిరాజులకు ప్రత్యేక పథకాలు స్థాపించి, కుల అభివృద్ధి సహకరించాలని అన్నారు. . పెద్దపల్లి కౌన్సెలర్ కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా ముదిరాజులు ముందుకు వచ్చి పోటీ చేయాలని అన్నారు. అంతకు ముందు పట్టణంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్, కౌన్సెలర్ శ్రీనివాసులు, ముదిరాజ్ నాయకులు, కులస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు, కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పారుపల్లి కళాకారునికి ఘన సన్మానం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన కళాకారుడు నీరటి రవికి ఘన సన్మానం లభించింది. పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మిద్దె రాములు జయంతి సందర్భంగా మంథనిలో నిర్వహిం చిన కళాకారుల సన్మాన కార్యక్రమం సందర్భంగా పారుపల్లి గ్రామానికి చెందిన కళాకారుడు నీరటి రవిని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, జ్ఞాపికను అందించి సన్మానించి, అభినందించారు. కళాకారులను ప్రోత్సహించేందుకు సన్మానించడం పట్ల జడ్పి చైర్మన్‌కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ధ్వంసమైన రోడ్లతో ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని ప్రభుత్వం

గంగాధర ప్రభాతవార్త:



ఇటీవల కురిసిన బారీ వర్షాలకు చొప్పదండి నియోజక వర్గంలోని ఆరు మండలాల్లో రోడ్లు పూర్తిగా దెబ్బతిని ప్రజలుతీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని టిపిసిసి అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం అన్నారు. ఈ సందర్బంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బారీ వర్షాలకు గ్రామాల నుండి మండల తమ జిల్లా కేంద్రాలకు వెళ్లడానికి ప్రజలు రోడ్లపై ప్రయాణించాలంటే జంకుతున్నారనిఅన్నారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేని పరిస్థితి ప్రభుత్వ ఉద్యోగుల గ్రామాలలోకి వెళ్లలేని పరిస్థితి నెలకొందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు ఇబ్బంది పడుతున్న ఇక్కడి ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి లేదని అన్నారు. అధికారులతో మంత్రంగా సమీక్ష సమావేశాలు నిర్వహించడమే తప్ప క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించిందన్నారు. చొప్పదండి నియోజక వర్గంలోని ఆరు మండలాల్లో ధ్వంసమైన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మర మ్మత్తులు చేయాలని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్ల నాసిరకం పనులతో నియోజక వర్గంలోని ఆరు మండలాల్లో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. జిల్లా కలెక్టర్ఆర్డీఒ సంబందిత శాక అధికారులు క్షేత్రస్థాయిలో రోడ్లను పరిశీలించాలని అన్నారు. పూర్తి స్థాయిలో రోడ్లు మరమ్మత్తులు చేసేవరకు ప్రజలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఆందోళన కొనసాగిస్తామని అన్నారు. ఈ నెల 11న గంగాధర మండలంలోని మధురనగర్ చౌరస్తాలో దర్నా నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమాన్ని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు పురమల్ల మనోహర్, రామిడి రాజిరెడ్డి, కొలిపాక స్వామి, చిప్ప చక్రపాణి, బట్టు లక్ష్మి, నారాయణ,దూలం వీరేశం, తోట కరుణాకర్, వొడ్నాల యుగ్నేష్, కుమారస్వామి, హైమత్, రవి, రోహిత్ రెడ్డి, వంశీ, అంజద్, శ్రీనివాస్, తదితరులు పాల్గోన్నారు.

# చేతి వ్రాతతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

గంగాధర ప్రభాతవార్త:



విద్యార్థులకు చేతివ్రాత వ్రాయడంలో నైపుణ్యం కలిగి ఉంటే మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రిన్సిపాల్ గంగాదర రాజేశం, గుజ్జుల గోపాల్ రెడ్డిఅన్నారు. ఈ మేరకు గంగాధర మండలం లక్ష్మిదేవి పల్లి గ్రామంలోని నరేంద్ర విద్యాలయం హైస్కూల్లో వారం రోజులపాటు చేతి వ్రాత శిక్షణ ఏర్పాటు చేశారు. శిక్షణ చివరి రోజు ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు మంచి క్రమ శిక్షణతో కలిగిన చేతివ్రాత అవసరమన్నారు. నైపుణ్యంతో నేర్చుకున్న చేతివ్రాత విద్యార్థులకు నిత్య జీవితంలో అవసరమని అన్నారు. క్రమశిక్షణకు మారు ఎరుగా ఉంటుందన్నారు. చక్కగా గుండ్రంగా రాయడం వల్ల అత్యుత్తమ మార్కులు పొందగలుగుతారని అన్నారు. చేతివ్రాత శిక్షకుడు రాజు మాట్లాడుతూ విద్యార్థులకు అతి ముఖ్యమైనది చేతివ్రాత అన్నారు. ప్రతి విద్యార్థి తన చేతి వ్రాత మార్చుకోవడానికి ప్రయత్నించాలని అన్నారు. మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉండాలని అన్నారు. హ్యాండ్ రైటింగ్ పోటీ నిర్వహించి బహుతమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్ట్రక్టర్ మహేష్, అద్యాపక బృందం విద్యార్థులు పాల్గోన్నారు.

# బీరయ్య ఆలయ నిర్మాణానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని చాకుంట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బీరయ్య దేవాలయ నిర్మాణానికి బిఆర్ఎస్ నాయకులు బండపెల్లి యాదగిరి విరాళాన్ని అందించి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు చాకుంట గ్రామానికి చెందిన పలువురు కురుమ సంఘం పెద్దలు బండపెల్లి యాదగిరిని కలవడంతో ఆయన పదివేల రూపాయల నగదును ఆలయ నిర్మాణం కోసం కుల పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములు, బీరయ్య, ఒరుగల తిరుపతి, ఏముండ్ల పోచయ్య, అంజయ్య, పెద్ది సంపత్, తదితరులు పాల్గోన్నారు.

# ఎమ్మెల్యేకు సర్పంచ్ సత్కారం

రామడుగు ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాగంపేట గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని అసెంబ్లిలో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రస్తావించినందుకు గ్రామ సర్పంచ్ కర్ర సత్యప్రసన్న వెంకటరాంరెడ్డి గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువాతో సత్కరించారు. ఈ సందర్బంగా ప్రజల వైద్య సౌకర్యం దృష్ట్యా గుండి గోపాల్రావుపేట ప్రాథమిక వైద్య కేంద్రంను 30 పడకల ఆస్పత్రిగా అప్గ్రేడ్ చేయాలని పాత గ్రామ పంచాయితి స్థలంలోనే నిర్మిస్తున్న కొత్త పంచాయితీ భవన నిర్మాణానికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎడవెల్లి మధుసుదన్ రెడ్డి, వార్డు మెంబర్లు నేరెళ్ల కవిత రాజు, పొన్నం పుష్పలత, లింగస్వామి, టేక చందన రాజేశం, తదితరులు పాల్గోన్నారు.

# వార్డు అధికారులుగా తొమ్మిది మంది నియామకం

చొప్పదండి ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్నగ్రామ రెవెన్యూ సహాయకులను సర్దుబాటులో భాగంగా చొప్పదండి మున్సిపాలిటికి తొమ్మిదిమందిని వార్డు అధికారులుగా ప్రభుత్వం నియమించి ఉత్తర్వులను విడుదల చేయగా వారు గురువారం విధుల్లో చెరినట్లు మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్ తెలిపారు. ఈ మేరకు నల్లల జ్యోతి, గంగాధర స్వర్ణకుమారి, మాచర్ల వీరేశం, కుక్కల గట్టయ్య, ముంజాల జమున, తడిగొప్పుల సాయిక్రిష్ణ, బొమ్మగల్ల సురేష్, పైండ్ల సాగర్, వీరగొని మమతలు తమ మున్సిపాలిటిలో వార్డు అధికారులుగా విధుల్లో చెరినట్లు తెలిపారు.

# వంద పడకల ఆసుపత్రికి నిధులు మంజూరు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి నియోజక వర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల అసుపత్రిగా మార్చేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తెలిపారు. ఈ మేరకు అసెంబ్లి సమావేశాల్లో ప్రశ్నోత్తర సమయంలో నియోజక వర్గ కేంద్రానికి మూప్పై పడకలు ఉన్న ఆసుపత్రిని 100 పడకలు అసుపత్రిగా మార్చేందుకు నిధులు కావాలని కోరగా రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్రావు పురపాలక శాఖమంత్రి కెటి రామరావు, వైద్య ఆరోగ్యశాఖమంత్రి తన్నీరు హరిష్రావులు స్పందించి 37.50 కోట్లు నిధులను మంజూరు చేసారని తెలిపారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కెసిఆర్ చిత్రపటానికి పాలాబిషేకం

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మర్చినందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో బిఆర్ఎస్ పట్టణశాఖ అద్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి ఆద్వర్యంలోకెసిఆర్ చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. ఈ సందర్బంగా ఎంపిపి చిలుక రవీందర్ మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం నీరజ లు పాల్గోని ప్రభుత్వ పనితీరును కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, కౌన్సిలర్లు మాదూరి శ్రీనివాస్, మహేశుని సంధ్య మల్లేశం, దండె జమున క్రిష్ణ, నలుమాచు జ్యోతి రామకృష్ణ, మార్కెట్ కమిటి మాజీ వైస్చైర్మెన్ కొత్త గంగారెడ్డి, ఎఎంసి డైరెక్టర్ వద్లూరి భూమయ్య, ఉస్కేమల్ల మదు, సింగిల్విండో డైరెక్టర్ పద్మ, కొండగట్టు డైరెక్టర్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ ఎస్సీ అద్యక్షులు ముద్దం కుమార్, నాయకులు మావురం మహేష్, తోడేటిడెవిడ్, దీకొండ రమేష్, పెద్దెల్లి అనిల్, శేఖర్, తదితరులు పాల్గోన్నారు.

# గృహలక్ష్మికి 1246 మంది దరఖాస్తులు

మల్యాల, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకం ద్వారా అర్హులైన వారి దరఖాస్తుల స్వీకరించేందుకు ఈనెల 10వరకు గడువు విధించగా, మల్యాల మండలంలో అధిక శాతం ప్రజలు గృహలక్ష్మి పథకంకు దరఖాస్తులను సమర్పించుకున్నారు. కాగా మండలంలో గురువారం నాటికి 1246 మంది నుండి దరఖాస్తులు అందినట్లు మండలం అధికారులు తెలిపారు.

## చొప్పదండి వార్త



# రాష్ట్ర పాలనపై విసుగు చెందిన ప్రజలు

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రజలు రాష్ట్ర పరిపాలనపై విసుగు చెందారని కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ అన్నారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలు ప్రవేశపెడితే ఎదో ఒక కోర్రి పెట్టి కెసిఆర్ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. ఇప్పటివరకు డబుల్బెడ్రూములను లబ్దిదారులకు కేటాయించలేదని అన్నారు. గృహలక్ష్మి పథకం దరఖాస్తు చేసుకోవడానికి మూడు రోజుల గడవు ఇవ్వడం సరికాదని అన్నారు. మద్యం టెండర్లకు 15 రోజుల గడువు ఇచ్చి గృహలక్ష్మికి మూడు రోజులు గడువు ఇవ్వడం ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనమని అన్నారు.

# ఎస్సైగా ఎంపికైన అనిల్ను సన్మానించిన ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిదిలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన పొరండ్ల అనిల్ కుమార్ప్రభుత్వం ప్రకటించిన ఎస్సై ఫలితాలలో ఎస్సైగా ఎంపిక కావడంతో చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ఆయనను వారి తల్లిదండ్రులను ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా సన్మానించారు. నేటి యువత వీరిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ అప్పిడి సౌజన్య శ్యాంసుందర్ రెడ్డి, గ్రామ శాఖ అద్యక్షులు వెల్మ రఘుపతి రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ బీసవేణి రాజశేఖర్గౌడ్, ఎస్సీ సెల్మండల శాఖ అద్యక్షులు ముద్దం కుమార్, కర్ర సందీప్, పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గోన్నారు.

# దూపదీప అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులుగా ప్రభాకరచార్యులు

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణానికి చెందిన సింహచలం ప్రభాకర చార్యులు తెలంగాణ దూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులుగా ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అద్యక్షులు నిట్టూరి సతీష్ శర్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ పెన్నా మోహన్ శర్మలు నియామక ఉత్తర్వులను అందజేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర సమావేశంలో సంఘం ముఖ్య సలహాదారు గంగు ఉపేంద్రశర్మ రాష్ట్ర వేల్ఫేర్ బోర్డు సభ్యులు జక్కపురం నారాయణస్వామి ఆద్వర్యంలో ఈయన నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్బంగా తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# సిద్దార్థ లో ఫాదర్స్ డే సెలబ్రేషన్స్

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని సిద్దార్థ ఉన్నత పాఠశాల, కరీంనగర్ నగరంలోని మంకమ్మతోట, భగత్నగర్, విద్యానగర్లలోని సిద్దార్థ విద్యా సంస్థలలో ఫాదర్స్ డే సెలబ్రేషన్ను సిద్దార్థ విద్యాసంస్థల ఆదినేత దాసరి శ్రీపాల్ రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిద్దార్థ విద్యా సంస్థల వ్యవస్థాపక చైర్మెన్ కీ.శే. దాసరి నర్సింహారెడ్డి జయంతిసందర్బంగా ఈ విద్యాసంస్థలలో ఫాదర్స్ డే సెలబ్రేషన్ను నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.అనంతరం సిద్దార్థ విద్యాసంస్థల ఆద్వర్యంలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అనాథలకు, వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్బంగా విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్రెడ్డి మాట్లాడుతూ అతనిలోని క్రమశిక్షణను ఆదర్శంగా తీసుకుని మనందరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను గౌరవించాలని విద్యార్థులకు సూచిస్తూ తన తండ్రి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పలువురు విద్యార్థులు పాల్గోన్నారు.

## మిద్దె రాములు జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

వేములవాడటౌన్, ప్రభాతవార్త :
ప్రముఖ ఒగ్గు కళాకారుడు మిద్దె రాములు జయంతిని పురస్కరించుకొని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు పాల్గొని మిద్దె రాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను, ఒగ్గు కథలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, ఒగ్గు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సేవా సంస్థ నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షుడుగా సిరిపురం రమేష్**

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణంలో శ్రీహనుమాన్ మార్కండేయ పద్మశాలి సేవాసంస్థ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సేవా సంస్థ గౌరవ అధ్యక్షులుగా వేముల శ్రీనివాస్, వేముల విష్ణు, అధ్యక్షులుగా సిరిపురం రమేష్, ఉపాధ్యక్షులుగా కోడంశ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కొక్కుల ప్రసాద్, కోశాధికారిగా మద్దిరాల నరేష్, సహాయ కార్యదర్శిగా అల్లె నరేష్, కార్యవర్గ సభ్యులుగా కోడం గణేష్, వేముల నగేష్, గోవింద్ నాగరాజును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ సేవాసంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలను అందరికీ చేరువయ్యేలా ముందుకు తీసుకెళ్తానని, సేవాసంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలకు పలు సేవా కార్యక్రమాలు చేస్తానన్నారు. తన అధ్యక్ష పదవికి సహకరించిన ప్రతి ఒక్క సభ్యునికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు అవధూత రజనీకాంత్, మార్కండేయ నగర్ భవన ఋషి సంఘం అధ్యక్షులు కొక్కుల వేణు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, పట్టణ పద్మశాలి ఉపాధ్యక్షులు కొక్కుల దేవయ్య, సేవా సంఘం నాయకులు బిల్ల కృష్ణహరి, వాసాల మధు, ధోర్నాల నరేందర్, దేవేందర్, కొక్కుల అంజయ్య, వేముల సత్యం, కొండబత్తిని సత్యం, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కళాకారుల వినతి

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



కళాకారులకు ఇండ్ల స్థలాలు సంఘం భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబుకు జిల్లా సాంస్కృతిక కళాసంస్థల సమాఖ్య కార్యవర్గం సభ్యులు గురువారం వినతిపత్రం అందజేశారు. స్థానిక సంగీత నిలయంలో ఎమ్మెల్యేను కలిసిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యెల్ల పోశెట్టి, గౌరవ అధ్యక్షులు బొద్దు రాములు, అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య, కోశాధికారి బుర్ర శంకరయ్య, నృత్య కళానికేతన్ అధ్యక్షులు మానువాడ లక్ష్మీనారాయణ, మీడియా కార్యదర్శి బొద్దు నారాయణ, సోమినేని బాలు, కొరియోగ్రాఫర్ గంగా శ్రీకాంత్, బోయినపల్లి మండల అధ్యక్షులు మొగులోజి లక్ష్మీరాజం కార్యదర్శి బిల్లా వెంకట్, నరసయ్య, చందుర్తి అధ్యక్షుడు దొంగరి లక్ష్మీరాజం, కోనరావుపేట మండల అధ్యక్షుడు నాయిని సత్తిరెడ్డి, కాసర్ల బాల్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గుగ్గిడి రాజేశంగౌడ్, సిరిసిల్ల మండల అధ్యక్షులు బినవేని బాగయ్య, బొంగుని ఆంజనేయులు, వెదిర రవి, మామిళ్ల సత్తయ్య, గసికంటి చంద్రయ్య, దండు రాజమల్లయ్య, మహిళా గ్రూపు అధ్యక్షులు పడిగెల ప్రమీల, పడిగల స్వప్న, పల్లికొండ గౌతమి, 100 మంది కళాకారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన యువకులు

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణానికి చెందిన 25 మంది యువకులు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, మర్రిపల్లి రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గురువారం నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులైన యువత పార్టీలో చేరుతున్నారని, గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు సరిగా అందడం లేదని కాంగ్రెస్ పార్టీ అధికారం ప్రతిఒక్కరికి మంచి జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం యువకులకు నిరుద్యోగ భృతి ఇస్తామని గద్దెనెక్కి వారిని మోసం చేశారన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, రూరల్ అధ్యక్షులు పిల్లి కనకయ్య, నాయకులు చిలుక రమేష్, సంగ స్వామి యాదవ్, కనికరపు రాకేష్, ఎల్లాగౌడ్, సాబీర్, భూమేష్, కృష్ణ, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న గృహలక్ష్మి, డబుల్ బెడ్‌రూం దరఖాస్తుల స్వీకరణ

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో స్వీకరిస్తున్న గృహలక్ష్మి, డబుల్ బెడ్‌రూం దరఖాస్తుల గడువు శుక్రవారంతో ముగియనున్నట్లు కమిషనర్ జి.అన్వేష్ తెలిపారు. మధ్యాహ్నం 12గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఇట్టి అవకాశాన్ని వేములవాడ మున్సిపల్ పరిధిలోని ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

## వేములవాడ మండలశాఖ గోపా అధ్యక్షులుగా దూలం సంపత్‌గౌడ్

వేములవాడ ప్రభాతవార్త:
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలశాఖ గోపా (గౌడ్ అఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) అధ్యక్షులుగా దూలం సంపత్ గౌడ్ ఎన్నికయ్యారు. వేములవాడ గాంధీనగర్‌లోని టిఎన్‌జి ఫంక్షన్




హాలక్లలో జరిగిన సమావేశంలో గోపా మండల నూతన కమిటి కోసం ఎన్నికలు నిర్వహించారు. దూలం సంపత్‌గౌడ్‌ను అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా కైరి లింగయ్య గౌడ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దూలం సంపత్ గౌడ్‌మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా గోపా కార్యవర్గానికి గోపా సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే గోపా అభివృద్దిక కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరగొని శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షులు కంచర్ల అమరేందర్ గౌడ్, తీగల మల్లికార్జున్ గౌడ్, విక్కుర్తి లక్ష్మీనారాయణ గౌడ్, పులిరాజు గౌడ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## ఆర్టీసి సంస్థ తెలంగాణకే గుండెకాయ

వేములవాడ ప్రభాతవార్త:



కార్పోరేషన్ సంస్థను ప్రభుత్వం లో విలీనం చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌ది మాత్రమేని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు అన్నారు. తెలంగాణలో పల్లె పల్లెకు ఆర్టీసి సేవలు అమోఘమని అన్నారు. సంగీత నిలయంలోగురువారం ఆర్టీసి ఉద్యోగులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసిని ప్రభుత్వం లో విలీనం చేయడమనేది చాలా సంతోషకరమైన విషయమని మొదటి ఉద్యోగులందరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసి కీలక పాత్ర పోషించి రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే మన వేములవాడ డిపో చాలా లాభాదాయకంగా ఉందన్నారు. లక్షలాది భక్తులను రాజన్న చెంతకు చేరుస్తున్నాడని మన రాజన్న పేదల దేవుడని కొనియాడారు. రాజన్న దగ్గరకు వచ్చే భక్తులు స్వంత వాహనంలో వచ్చే స్తోమత లేని వారందరూ ఆర్టీసి బస్సులలో మన రాజన్న దర్శనానికి వస్తున్నారని భక్తులందరికి అద్భుతమైన సేవలు అందిస్తున్న ఆర్టీసి కి ధన్యవాదాలు తెలిపారు. శివరాత్రి సమయంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న సమయంలో ఉచిత బస్సులు నిర్వహించడంఅలాగే ఆదివారం, సోమవారం లలో ఉచితంగా బస్టాండు నుండి దేవాలయం వరకు భక్తులకు రవాణ సౌకర్యం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రామతీర్థపు మాధవి, ప్రజా ప్రతినిధులు, ఆర్టీసి అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఒగ్గు కథ పితామహుడు మిద్దె రాములు

**- మిద్దెరాములుకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు ఆది శ్రీనివాస్**



**వేములవాడ ప్రభాతవార్త:** ఒగ్గు కథ అంటే మిద్దె రాములు మిద్దె రాములు అంటే ఒగ్గు కథ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. మిద్దెరాములు 83వ జయంతిసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదిశ్రీనివాస్ మాట్లాడుతూ ఆయన గజ్జెకట్టి కథలు చెబితే తెలంగాణ ఉర్రూతలుగిందన్నారు. ఒగ్గు కథ పితామహుడు మిద్దెరాములు నేటి కళాకారులకు చరిత్రగా నిలిచారన్నారు. ఒగ్గు కథకు అంతర్జాతీయ కీర్తిని తెచ్చి పెట్టింది మిద్దె రాములు అని కొనియాడారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘ స్వామి యాదవ్, పట్టణ అధ్యక్షులు వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

వేములవాడ ప్రభాతవార్త:
వేములవాడ పట్టణంలోని దాదాపు 50 మంది యువకులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ కుండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆది శ్రీనివాస్ అన్నారు. బిజెపి బిఆర్ఎస్‌లు రెండు ఒకటేనని ఆ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరనిఅన్నారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజార్టీ సాధించి అధికారంలోకి వస్తుందని అన్నారు.

# పోస్టల్‌శాఖ ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగా ర్యాలీ

మంథని - ప్రభాతవార్త

హర్‌ఘర్ తిరంగా 2.0లో భాగంగా మంథని పోస్టాఫీసు పరిధిలో పోస్టల్ ఉద్యోగులు సిబ్బంది జాతీయ జెండాలతో గురువారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. పోస్టాఫీసు నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ శ్రీపాదచౌక్, గాంధీచౌక్, అంబేద్కర్ చౌక్ మీదుగా ఆర్టీసీ డిపో వరకు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భాగంగా జడ్పీ చైర్మన్ పుట్ట మధు నివాసంలో జడ్పీ చైర్మన్‌తో పాటు మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ, భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణికి కలిసి జాతాయ జెండాను అందించారు. ఈ సందర్భంగా మంథని సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ అజహారోద్దీన్ మాట్లాడుతూ ప్రతి పోస్టాఫీసులో జాతీయ జెండాలు అందుబాటులో ఉన్నాయని కేవలం రూ.25చెల్లించి జాతీయ జెండాను పొందవచ్చు అన్నారు. ఆన్‌లైన్‌లో కూడ బుక్ చేసుకునే వెసులుబాటు



ఉందన్నారు. బుక్‌చేసుకున్న మరుసటిరోజు పోస్టు మాన్ ఇంటికి తీసుకవచ్చి జాతీయ జెండాను అందిస్తారని ఆయన తెలిపారు. ఈ తిరంగా ర్యాలీలో మంథని పోస్టు మాస్టర్ రవికుమార్, సంజీవ్, రాకేశ్, ఎంఎజ్ రాజు, పోస్టుమ్యాన్ మధుకర్‌తో పాటు మండలంలోని బిపిఎం, ఎంబిపిలు పాల్గొన్నారు.

# వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ

మంథని - ప్రభాతవార్త

ఇటీవల కురిసిన భారీవర్షాలు వరదలతో నష్టపోయిన కుటుంబాలకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి గురువారం మంథని నియోజకవర్గంలోని మల్హర్‌మండలం చిన్నతూండ్ల గ్రామంలోని 80కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వరదల్లో నష్టపోయిన వారి వివరాలను ఆయన అక్కడి నుండి ఫోన్‌లో జిల్లాకలెక్టర్‌తో మాట్లాడారు. చిన్నతూండ్ల గ్రామంలో వరదలతో నష్టపోయిన వాటి వివరాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెలుతామన్నారు. నష్టపోయిన ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం ప్రభుత్వం నుండి అందేవిధంగా చూస్తామన్నారు. అదేవిధంగా గ్రామంలో ఇటీవల మృతిచెందిన వలుకుటుంబాలను పరామార్శించి వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో



రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్, ఎక్లాస్‌పూర్ సర్పంచ్ చెన్నవేన సదానందం, ధన్వాడ ఉపసర్పంచ్ రమేష్, మాజీ జడ్పీటీసీ దుర్గం మల్లయ్య,మండల యాదవసంఘం అధ్యక్షుడు ఐలయ్యతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కళాకారులు తమ కళతో ప్రజల్లో చైతన్యం తీసుకరావాలి

### - కళాకారునిగా మిద్దరాములు తెలంగాణకే తలమానికం

మంథని - ప్రభాతవార్త

కళాకారులు తమ కళతో ప్రజల్లో ఎప్పటికప్పుడు చైతన్యం తీసుకరావాలని చదువు రాకున్నా మిద్దె రాములు తన కళతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని జడ్పీ చైర్మన్ పుట్ట మదు అన్నారు. గురువారం ఒగ్గు కథ కళాకారుడు మిద్దె రాములు జయంతిని పురస్కరించుకుని పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్ట మదు దంపతులు బోనం ఎత్తుకుని అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వస్తున్నాయంటే ఎమ్మెల్యే పల్లె నిద్రలు చేసి ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నాడని ఆనాడు మంత్రిగా ఏమి చేయలేని ఎమ్మెల్యే నేడు పల్లె నిద్రలతో ఏం చేస్తాడని ఆయన అన్నారు. 40సంవత్సరాలు తండ్రి కొడుకులు అభివృద్ధిని పట్టించుకోకుండా కేవలం పదవుల కోసమే ఆరాటపడ్డారని ఆయన అన్నారు. బిసి బిడ్డగా తాను 4సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంథని నియోజకవర్గమును అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని ప్రజలకు ఎన్నో రకాల సేవలు అందించామన్నారు. తనపైన అసత్య ప్రచారాలు చేసి ప్రజలకు దూరం చేశారన్నారు. ఉన్నత చదువులు చదువుకునే వారికి హైదరాబాద్‌లో వసతి సౌకర్యం కల్పించేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. అదేవిధంగా ఒగ్గు కథల ద్వార ప్రజలను చైతన్యవంతుల్ని చేసిన ఘనత







మిద్దె రాములుకు దక్కుతుందన్నారు. అధికారం కోసం ఆరాటపడే నాయకులు కాకుండా ప్రజల కోసం ఆరాటపడే వారికి అవకాశాలు ఇవ్వాలన్నారు. మహానీయుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందు సాగాలన్నారు. ఈ సందర్భంగా నినియోజకవర్గంలోని ఒగ్గు కళాకారులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జడ్పీ చైర్మన్ శ్రీహర్షిని, మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, ఎంపిపి కొండ శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్‌తో పాటు పలువురు గౌడకులస్థులు పాల్గొన్నారు.

## దశాబ్ది వనాల కోసం స్థలం పరిశీలన

మంథని - ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 12న దశాబ్ది వనాల ఏర్పాటులో భాగంగా గురువారం స్థానిక సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణాన్ని మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ పరిశీలించారు. ఆగస్టు 12న నిర్వహించే దశాబ్ది వనాల కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ పుట్ట మధు,మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సతీష్, గురుకుల పాఠశాల ప్రిన్స్‌పాల్ పాల్గొన్నారు.




## స్వాతంత్ర్య సమరయోదుల కుటుంబాలకు సన్మానం

మంథని - ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 12న బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించే నా మట్టి నాదేశం కార్యక్రమంలో భాగంగా మంథని నియోజకవర్గానికి సంబంధించిన స్వాతంత్ర్య సమరయోదుల కుటుంబాలను సన్మానించనున్నట్లు బిజెపి జిల్లా అదికార ప్రతినిధి పోతరవేణ క్రాంతికుమార్ తెలిపారు. స్వాతంత్ర్య సమరయోదుల కుటుంబాలను అదేవిధంగా జాతి కోసం ప్రాణాలు అర్పించిన భద్రత సిబ్బంది కుటుంబాను సత్కరిస్తూ వారికి వందన సమర్పణ చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి పాల్గొంటారని ఆయన తెలిపారు. పట్టణంలోని గాంధీచౌక్‌లో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని బిజెపి కార్యకర్తలు అభిమానులు హాజరుకావాలని కోరారు.

# మంథని వార్త



## మాజీ ఎంపిటిసిని పరామార్శించి చల్లా

మంథని రూరల్ - ప్రభాతవార్త



ఇటీవల అడవిపంది దాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన మంథని మండలం సూరయ్యపల్లి గ్రామానికి చెందిన భీముని వెంకటస్వామిని గురువారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి పరామార్శించారు. అడవిపంది దాడిలో గాయపడి రెస్టు తీసుకుంటున్న మాజీ ఎంపిటిసి భీముని వెంకటస్వామి త్వరగా కోలుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా మంథని మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి ఇటీవల మృతిచెందిన పలువురి కుటుంబాలకు ఆయన ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్, ఎక్లాస్‌పూర్ సర్పంచ్ చెన్నవేన సదానందం, గ్రందాలయం డైరెక్టర్ గుడిసె గట్టయ్య, ఆదివారం పేట సర్పంచ్ వెంకటమ్మ రాజయ్య, ధన్వాడ ఉపసర్పంచ్ రమేష్, మాజీ జడ్పీటీసీ దుర్గం మల్లయ్య, చలంగౌడ్, మల్హర్ మండల యాదవసంఘం అధ్యక్షుడు ఐలయ్యతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆశించే స్థాయి నుండి శాసించే స్థాయికి చేరాలి

మంథని - ప్రభాతవార్త



మున్నూరు కాపులందరు ఆశించే స్థాయి నుండి శాసించే స్థాయికి చేరుకోవాలని మున్నూరు కాపు రైతు రక్షణ వేధిక రాష్ట్ర అధ్యక్షుడు చామకూర రాజు అన్నారు. గురువారం మంథని పట్టణంలోని ఎస్ఎల్‌బి ఫంక్షన్‌హాల్ నిర్వహించిన మున్నూరు కాపు రైతు రక్షణ వేదిక 6వ వార్షికోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్థులందరు ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో రాణించాలన్నారు.మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగక పోవటం శోచనీయమన్నారు. రాజకీయాలకు సంబంధం లేకుండా మున్నూరు కాపులందరు మన కులానికి చెందినవారికే మద్దతు ఇచ్చి గెలిపించుకోవాలన్నారు. ఈ సందర్భంగా మాజీ కేంద్ర మంత్రి దివంగత పి. శివశంకర్ 94వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మల్క రామస్వామి, పెండల సంపత్, కొత్త శ్రీనివాస్, ఆకుల కిరణ్,జక్కుల ముత్తయ్య, తోట జనార్ధన్, శంకేసి రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామార్శించిన జడ్పీ చైర్మన్

మంథని - ప్రభాతవార్త

సిఐటియు మాజీ నాయకుడు మంథని పట్టణానికి చెందిన మాచిడి సత్యనారాయణగౌడ్ అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతిచెందగా ఆయన గురువారం ఆయన భౌతిక కాయానికి జడ్పీ చైర్మన్ పుట్ట మదు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచిడి సత్యనారాయణగౌడ్ మరణం తీరనిలోటని ఆయన అన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# కార్పొరేషన్ గేట్ ముందు కార్పొరేటర్ ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త.

గృహలక్ష్మి పథకం గడువును పెంచాలని, అర్హులైన పేద వారందరికీ గృహలక్ష్మి పథకం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి మహిళా కార్పొరేటర్ కౌశిక లత రామగుండం కార్పొరేషన్ గేట్ ముందు గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం నగర కమిషనర్‌కు వినతి పత్రాన ఇన సమర్పించారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో పథకాల పేరుతో ప్రజలలో గందరగోళాన్ని సృష్టించి, పబ్బం గడుపుతున్నారని, ఏ పథకాన్ని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయక పేద ప్రజలను మభ్య పెడుతూ కాలం గడుపుతున్నారని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం, దళిత బంధు, బిసి బంధు ఏమైనాయని కార్పొరేటర్ ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో నాయకులు పున్నం శశి కుమార్, దారంగుల కుమార్, గంగా ప్రసాద్, సదవేని రాజు, మేకల శ్రీనివాస్, మేకల మల్లేష్, కందుకూరి రాజు, జరుపుల శ్రీను, రాజేందర్, సంతోష్, జిమ్ము సమన్న, మున్న, పులి శ్రీను, సందీప్, సాయి, స్వరూప, పద్మ, భాగ్య తదితరులున్నారు.



# దళిత ద్రోహి ముఖ్యమంత్రి కేసీఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల సంక్షేమం కోసం పథకాల పేరుతో మోసం చేస్తున్న దళిత ద్రోహి అని డిసిసి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మానకొండూర్ మండల కేంద్రంలోని ఓఫంక్షన్‌హాల్‌లో మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు కనకం అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ దళితుల వ్యతిరేక పార్టీలని ఆరోపించారు. దళితులు అభివృద్ధి చెందాలంటే విద్య, ఉద్యోగం, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లను కల్పించిన గొప్ప మహానుభావుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో ఎస్సీ, బీసీలు ముందుండి పోరాడాలని, యువకుల రెచ్చగొట్టి వారి ఆత్మహత్యలకు ముఖ్యమంత్రి కారణమయ్యారని ఆరోపించారు. కేంద్రం ప్రభుత్వం రిజర్వేషన్లు తొలగించాలని ప్రయత్నం చేస్తుందన్నారు. ధరణి పోర్టల్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం భూకబ్జాలకు పాల్పడుతుందన్నారు. బిఆర్ఎస 9ఏళ్ల పాలనలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన మూడు ఎకరాల భూమి, దళితమంధు, డబల్ బెడ్‌రూమ్ ఏఒక్కటి నెరవేరలేదని కొత్తగా గృహలక్ష్మి పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం కేసీఆర్ చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దళితుల అభ్యున్నతి కోసం పాటుపడుతుందన్నారు. దళితులు బతుకులు మారాలంటే రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను స్థానిక ఎమ్మెల్యేను ఇంటికి పంపించడమే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యం అన్నారు. కాంగ్రెస్‌పార్టీ నిరుపేదల దళితుల కోసం 20గుంటల అసైన్డ్ భూములను పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే దళితుల అభివృద్ధికోసం చేసిందేమిలేదన్నారు.స్థానికి ఎమ్మెల్యే దళితుడు అని చెప్పుకుంటూ పలు సమావేశాల్లో దళితుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. రాబోయే రోజుల్లో స్థానికేతుడికి బుద్ధిచెప్పి ప్రజలే వెళ్లగొట్టనున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రశ్నించిన వారిపై కేసుల



పేరుతో బెదిరిస్తున్నాడని ఆరోపించారు. ఎన్నికలు వచ్చినప్పుడు ఓట్లకోసం రాజకీయ పార్టీలు వాడుకుంటున్నారని తెలిపారు. నియోజకవర్గంలో దళితులు 45వేల ఓటర్లు ఉన్నారని, దళితులందరు ప్రతిఒక్కరు కాంగ్రెస్ పార్టీకే మద్దతు తెలపాలని కోరారు. దళితుల పార్టీ కాంగ్రెస్ అన్నారు. అనంతరం ప్రజాగాయకుడు గద్దర్ మృతిపట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీంద్రచారి, మండల ఎస్సీ సెల్ నాయకుడు కొమురయ్య, ఉపసర్పంచ్ కుమార్, చంద్రయ్య, మల్లయ్య, దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

# దేశానికి స్వాతంత్ర్యం తెచ్చించి... తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి

ఓదెల, ప్రభాత వార్త:

దేశానికి స్వాతంత్ర్యం తెచ్చించి... తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి తెలిపారు. ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాల్వ శ్రీరాంపూర్, ఓదెల మండల కేంద్రాలలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసింది ఏమి లేదని చెప్పడం సరైంది కాదని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది అమ్మ సోనియా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ, 2014 ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు నిర్మించి ఎస్ఆర్ఎస్‌పి కాలువలు నిర్మించింది కాంగ్రెస్ పార్టీ, వైయస్సార్ సిఎం అయిన తర్వాత రైతులకు ఏకకాలంలో రైతు రుణమాఫీ, రైతులకు ఉచిత విద్యుత్, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరకు అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించింది. కాంగ్రెస్ పార్టీ అదే విధంగా ఆరోగ్యం విషయానికి వస్తే ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, 102 మొదలగు అంబులెన్స్‌లను తీసుకువచ్చిందని, విద్యార్థులకు ఫీజు రియింబర్స్, మెడికల్ కాలేజీలు మొదలగు ఇంజనీరింగ్ కాలేజీలకు పర్మిషన్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. ఇల్లు కాలిపోయిన, వర్షానికి కూలిపోయిన అయ్యే వరకు కింద ఇల్లు మంజూరు, పేదలకు అంత్యోదయ 35 కిలోల కార్డులను, పింఛన్లు విషయానికొస్తే ఆనాడు 200 రూపాయలు ఇచ్చుకుంటూ రేషన్ షాపులలో నిత్యావసర సరుకులు కూడా ప్రతి తెల్ల రేషన్ కార్డులు ఉన్నవారికి ఇచ్చేది ఇప్పుడు పింఛన్ 2000 రూపాయలు ఇచ్చిన కూడా వారికి ఎలాంటి ఫలితం లేదని, ఆ రెండు



2వేల రూపాయలు ప్రస్తుత ధరల ప్రకారం ఇంటిలో నిత్యావసర సరుకులకే సరిపోతాలేవని వారన్నారు. ఈ మధ్య కాలంలో రేవంత్ రెడ్డి సమక్షంలో ఓదెల మండలం నుండి ఐదుగురు ఉప సర్పంచులు, వివిధ గ్రామాల నుండి మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరాలని, రానున్న రోజులలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరుతారని, ఈ చేరికల వలన పెద్దపల్లి నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం ఖాయమని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి ఏమి చేయలేదని మాయ మాటలతో ప్రజలను నమ్మించే పనిలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఉన్నారని దీనిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రానున్న రోజులలో వారికి గుణపాఠం తప్పదని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఎంపిటిసి రాగిడి రవీందర్ రెడ్డి, పడాల రాజు, సింగిల్ విండో డైరెక్టర్లు ఆళ్ళ సుమన్ రెడ్డి, బొంగోని శ్రీనివాస్ గౌడ్, కోట నరోత్తమ రెడ్డి, చిత్తం కుమారస్వామి, పొత్కపల్లి ఉప సర్పంచ్ వంగ శ్రీనివాస్, చాలగుండా ఉప సర్పంచ్ రంగు శంకర్, కాంగ్రెస్ యూత్ నాయకులు కంకణాల భాస్కర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు చిట్ల రాము, నాయకులు తుమ్మ దామోదర్, ప్రభాకర్, అశోక్, ప్రశాంత్, రాచర్ల రాకేష్, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు రౌతు మనోజ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.




# గృహాలక్ష్మి పథకానికి 3036 దరఖాస్తులు

మంథని - ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహాలక్ష్మి పథకం కింద మంథని మండలంలో 3036 మంది ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తులు చేసుకున్నారని మంథని తాహసీల్దార్ రాజయ్య తెలిపారు. ప్రభుత్వం ఈనెల 8నుండి 10వ తేదీవరకు దరఖాస్తులకు గడువు ఇవ్వగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు 3036మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి దరఖాస్తులపైన వెరిఫికేషన్ టీంలను ఏర్పాటు చేసి విచారణ చేస్తామని ఆయన తెలిపారు.

# ముత్తారం మండలంలో 2290 గృహలక్ష్మి దరఖాస్తులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలో గడువు సమయానికి 2290 గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్ బి.రాజేశ్వరి తెలిపారు. ఇవి గాకుండా గ్రామాల వారీగా మరికొన్ని దరఖాస్తులు పంచాయతీ కార్యదర్శుల వద్ద ఉన్నాయని, వాటిని శుక్రవారం తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. దరఖాస్తుల్లో త్వరలో ఇంటింటి విచారణ జరుగుతుందని, అందరూ అందుబాటులో ఉండాలని తహశీల్దార్ సూచించారు.

# ఈ నెల 12న దశాబ్ది సంపద పేరుతో వన మహోత్సవం

పాలకుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ది కాలం పూర్తయిన సందర్భంగా ఈ నెల 12న దశాబ్ది సంపద పేరుతో మండలంలోని అన్ని గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి గ్రామంలో 750 మొక్కలను నాటాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు ఇవ్వడంతో పంచాయతీ కార్యదర్శులు, మొక్కలు నాటేందుకు అనువైన స్థలాల ఎంపికలో తలామునకలై ఉన్నారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు మొక్కలు నాటే స్థలాలను ఎంపిక చేశారు. పెద్ద ఎత్తున సర్పంచ్‌లు, పాలక వర్గం సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో శనివారం పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రామగుండం శాసన సభ్యులు కోరుకంటి చందర్ చేత కూడా మండలంలోని ఏదో ఒక గ్రామంలో మొక్కలు నాటించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# ఘనంగా ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు జన్మదిన వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి నీలగిరి దివ్యదర్శన్‌రావు జన్మదిన వేడుకలను పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు పాల్గొని కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో యస్.రాజేశ్వర్‌రావు, మండల పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశావాహులను సమన్వయ పరిచేందుకు అధిష్టానం కసరత్తు

- రంగంలోకి దిగనున్న మంత్రి కొప్పుల ఈశ్వర్
- 13వ తేదీన గోదావరిఖని నియోజక వర్గం ఇన్‌ఛార్జి
- సభలో పాల్గొననున్న ఎంపీ, జిల్లా ఎమ్మెల్సీ, జడ్పీ చైర్మన్
- నాయకులందరికీ దిశా, దశ నిర్దేశం చేయనున్న మంత్రి కొప్పుల ఈశ్వర్
- హాజరు కానున్న నియోజక వర్గం బిఆర్ఎస్, టిబిజికెఎస్ ప్రతినిధులు
- మంత్రి సమక్షంలో ఎమ్మెల్యేతో సహా ఆ ఐదుగురు అంగీకారం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో వేడెక్కిన టిఆర్ఎస్–బిఆర్ఎస్ రాజకీయాలను సమన్వయ పరిచి పార్టీ పూర్వ వైభవాన్ని సాధించేందుకు ఆ పార్టీ కసరత్తు ప్రారంభించాలని ఈ మేరకు పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కెటిఆర్ చొరవతో చేసిన సూచనల ప్రకారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి, పెద్దపల్లి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా వ్యవహరిస్తున్న కొప్పుల ఈశ్వర్ ఈ నెల 13వ తేదీ ఆదివారం నాడు సాయంత్రం గోదావరిఖని పట్టణానికి వస్తున్నారు. రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న కోరుకంటి చందర్, రామగుండం నియోజక వర్గంలో పార్టీ సీనియర్ నాయకులతో సమన్వయం సాధించడంలో కొన్ని అవాంతరాలు ఏర్పడిన దరిమిలా తలెత్తిన వివాదాల ఫలితంగా ఈ పరిస్థితులు ఏర్పడ్డాయని భావిస్తున్నారు. ప్రస్తుతం రాజకీయంగా ఎమ్మెల్యేకోరుకంటి చందర్‌తోపాటు సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘంగా బాధ్యతలు నిర్వహిస్తున్న టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తనదైన శైలిలో నాయకత్వం వహించిన అసంఘటిత రంగంలో పలు కార్మిక సంఘాలకు నాయకత్వం వహిస్తున్న పాతపల్లి ఎల్లయ్య యాదవ్, మహిళా ప్రజాప్రతినిధిగా ఈ ప్రాంతంలో గుర్తింపు పొందిన పాలకుర్తి జడ్పిటిసి సభ్యురాలు కందుల సంధ్యారాణి, రామగుండం కార్పొరేషన్ తొలి మేయర్ ఈ ప్రాంతంలో ఒక దళిత నాయకుడు స్వతంత్ర అభ్యర్థిగా కార్పొరేటర్‌గా ఎన్నికైన మేయర్‌గా ఎన్నికైన రాజకీయ చతురత గల కొంకటి లక్ష్మినారాయణ, కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీలో ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా మూడు సార్లు ఎంపికైన, నాలుగు పర్యాయాలు గ్రామ సర్పంచ్‌గా ఎన్నికల గ్రామీణ రాజకీయ అనుభవం గల బయ్యపు మనోహర్ రెడ్డిల సమన్వయంతో సమన్వయం కొరవడిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్ లాంటి స్వతంత్ర అభ్యర్థిగా ఒక సింహం గుర్తును ఎంపిక చేసుకున్న సాధారణ కుటుంబం నేపథ్యంలో ఎమ్మెల్యేగా గెలుపొందిన చందర్ లాంటి వారిని సమన్వయం చేయడానికి సాహసం చేస్తున్నారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ నిజానికి వారందరినీ సమన్వయ పరచడం ఈశ్వర్ లాంటి సీనియర్ శాసన సభ్యులకు పెద్ద సమస్య కాదు. అయితే ఈ సమస్య సమన్వయ లోపానికి అనేక లోపాలు ఉన్నాయని పలువురు సీనియర్ రాజకీయ నాయకులు, పరిశీలకులు భావిస్తున్నారు. ఒక ఇద్దరు సమాన స్థాయిలో ఉండి ఆధిపత్యం కోసం పోరాటాలు జరిగితే మరో విధమైన పరిణామాలు ఉండేవని భావించవచ్చు. కానీ ఇక్కడ అధికారం వచ్చిన తరువాత ఆ అధికారమంతా స్త్రీకరణ జరగలేదనే కఠోరమైన నిజానిజాలు ఉన్నాయి. జరిగిన పంకాలన్ని కూడా ఏకపక్షమనే అభియోగం కూడా ఉంది. అత్యంత సున్నితమైన ఈ అంశాలను రాజకీయ చతురతతో ఎలా చేధిస్తారో బహుశా కొంత సమయం తీసుకొని దశల వారీగా వారి వారి ఓపిక సామర్థ్యంతో కూడా సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై అధికారుల సమీక్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు అవసరమైన పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై అదనపు కలెక్టర్ గురువారం సంబంధిత అధికారులతో సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సమీక్షించారు. స్వాతంత్ర దినోత్సవం నాడు వివిధ శాఖల ద్వారా పంపిణీ చేసే ఆస్తుల వివరాలు, ఏర్పాటు చేసే స్టాల్స్ వివరాలను ఆగస్టు 11లోగా అందించాలని సూచించారు. జిల్లాలో ఉత్తమ సేవలు అందిస్తున్న ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించాలని నిర్ణయించామని, ఇందుకు అనుగుణంగా ప్రతి కార్యాలయం నుంచి ప్రతిపాదనలు ఆగస్టు 11లోగా సమర్పించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. వేడుకలకు సంబంధించి ప్రొటోకాల్ పాటిస్తూ సీటింగ్ ఏర్పాటు చేయాలని, పరేడ్ గ్రౌండ్, స్టేజ్ ఏర్పాట్లు, తాగునీటి సరఫరా,



పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను సంబంధిత శాఖ అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వారెంట్లను వేగవంతం చేయడం ద్వారా పెండింగ్ కేసులు తగ్గుతాయి

- కరీంనగర్ అడిషనల్ డిసిపి(పరిపాలన) సి.రాజు

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** వివిధ కేసుల్లో పరారీలో ఉన్న నిందితులపై వారెంట్లను వేగవంతంగా అమలు చేయడం ద్వారా పెండింగ్ కేసుల సంఖ్య తగ్గుతుందని కరీంనగర్ పోలీస్ అడిషనల్ డిసిపి(పరిపాలన) సి.రాజు అన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు కోసం ప్రత్యేక బృందాలు నూతనోత్సాహంతో పనిచేయాలని చెప్పారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో సమన్లు, వారెంట్ల అమలు, మెడికల్ సర్టిఫికెట్ విభాగాలకు చెందిన పోలీసు అధికారులతో గురువారం కమిషనరేట్ కేంద్రంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి(పరిపాలన) సి.రాజు మాట్లాడుతూ.. సమన్లు, వారెంట్లను వేగవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఇతర ప్రాంతాల్లో ఉంటున్న నిందితులపై అమల్లో ఉన్న వారెంట్లను అమలు చేసేందుకు ఇతర రాష్ట్రాలకు సైతం వెళ్ళాలని చెప్పారు. ప్రణాళికబద్దంగా ముందుకు సాగినట్లయితే వారెంట్లను అమలు చేయడంలో సఫలీకృతం కావొచ్చని సూచించారు. రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన కేసుల్లో మెడికల్ సర్టిఫికెట్లను సాధ్యమైనంత తొందరగా తీసుకురావాలని చెప్పారు. పెండింగ్ వారెంట్లు అమలుచేయడం ద్వారా దీర్ఘకాలం నుండి అపరిష్కృతంగా ఉన్న కేసులు పరిష్కారం అవుతాయని తెలిపారు. ప్రజలకు సేవలందించేందుకు లభించే ప్రతి



అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. న్యాయస్థానాలు, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు చెందిన వైద్యాధికారులతో సత్సంబంధాలను కొనసాగించాలని సూచించారు. వారెంట్లు, సమన్లు వేగవంతంగా అమలు కావడం, వివిధ రకాలకు సంబంధించిన ప్రమాదాల్లో మెడికల్ సర్టిఫికెట్లు నిర్ణీత వ్యవధిలోపు అందజేసినట్లయితే నిందితులు శిక్షింపబడటంతోపాటు బాధిత ప్రజలకు న్యాయం చేసినవారవుతామని చెప్పారు. సమన్లు, వారెంట్లను వేగవంతంగా అమలు చేస్తూ నిందితులు శిక్షింపబడటంలో కీలకపాత్ర పోషించే అన్ని స్థాయిలకు చెందిన అధికారులకు రివార్డులను అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ పి.కాశయ్య, ఇన్‌స్పెక్టర్ వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండలి విప్ ను కలిసిన ఉప కులాల హక్కుల పోరాట సమితి

**వీణవంక, ప్రభాత వార్త:** మండలి విప్ పాడి కౌశిక్ రెడ్డిని గురువారం వీణవంక మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఎస్‌సి 57 కులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు సిరిపాటి వేణు ఆధ్వర్యంలో ఉప కులాల ప్రతినిధులు రవీందర్, చింతల అంజి, గడ్డం సమ్మయ్య ను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి ఉప కులాల సమస్యలను వివరించారు.




# ఆగస్టు 16న ప్రత్యేక సదరం క్యాంప్ స్లాట్ బుకింగ్

- డిఆర్‌డిఓ వి.శ్రీధర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** శారీరక అంగ వైకల్యం వైద్య నిర్ధారణ పరీక్షల కోసం ఆగస్టు 19న నిర్వహించే ప్రత్యేక సదరం క్యాంప్ స్లాట్ కోసం ఆగస్టు 16న ఉదయం 11.35గంటల నుంచి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి.శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శారీరక అంగ వైకల్యం గల వారు కొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సి వారు, తాత్కలిక సదరం సర్టిఫికేట్ ఉన్న వారు రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంప్‌లకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారు దివ్యాంగుల రశీదుతోపాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్టు సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్టులను తీసుకొని రావాలని డిఆర్‌డిఓ శ్రీధర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# చేతివృత్తులకు జీవం పోస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ప్రభాత వార్త** దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ చేతివృత్తులకు జీవం పోస్తూ పెద్దపీట వేస్తూ వెన్నుదన్నుగా నిలుస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఎంపిఆర్ గార్డెన్ లో నిర్వహించిన జాతీయ చేనేత వారోత్సవాలలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సమాజంలో మానవాళికి అత్యంత ముఖ్యమైన ఆహారాన్ని అందించే రైతన్న ఎంత ముఖ్యమో చేనేత కార్మికులు కూడా అంతే ముఖ్యమని మనిషి తన జీవితంలో ఒక పూట ఆహారం లేకుండా జీవించగలడేమో కానీ కట్టుబట్ట లేకుండా ఉండలేడని అలాంటి మానవాళికి బట్టలను స్వయంగా అందిస్తున్న చేనేత కార్మికులకు ఎంత చేసిన తక్కువేనని ఆయన అన్నారు.

**నేతన్నను విస్మరించిన గల పాలకులు...** ఉమ్మడి రాష్ట్రంలో గత పాలకులు అవలంభించిన విధానాల ద్వారా చేనేత కార్మికులు పొట్ట చేత పట్టుకుని ఇతర రాష్ట్రాలకు వలసలు పోయి తమ జీవితాలను వెల్లదీసుకునే వారని, చాలీచాలని సంపాదనతో కుటుంబ భారాన్ని మోయలేక నేతన్నలు తనువు చాలించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని వారి కుటుంబాలకు ధైర్యం చెప్పే విధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత చేనేత కార్మికులకు కేసీఆర్ ప్రభుత్వం చేయూతనిస్తూ నేతన్నల అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వం దేశంలో ఏదైనా ఉందంటే అది బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనని ఆయన కొనియాడారు. గత పాలకులు నేత కార్మికులు ఓటు బ్యాంక్‌గా వాడుకోని 200 రూపాయల పెన్షన్ మంజూరు చేసి చేతులు దులుపుకున్నారే తప్ప ఏనాడు నేత కార్మికుల సంక్షేమం కోసం పాటుపడలేదని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. నేడు సిఎం కేసీఆర్ చేనేత కార్మికులకు 3000 రూపాయల పెన్షన్ మంజూరు చేసి ప్రతి ఒక్క నేత కార్మికుడు తమ కుటుంబంతో సంతోషంగా జీవించాలని అభిలాషిస్తున్నారని అలాంటి కేసీఆర్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో మళ్లీ ఒక్కసారి ఆశీర్వదించి గద్దెనెక్కించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. రైతు భీమా తరహాలోనే చేనేత కార్మికులకు కూడా ఐదు లక్షల భీమా సౌకర్యాన్ని అమలు చేసిన సిఎం కేసీఆర్ ఒక్కరే మాత్రమేనని అన్నారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కెడిసిసి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్‌శ్యాం, పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, ప్రభుత్వ కౌన్సిలర్లు, చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రుద్రంగిలో రోడ్డు వెడల్పు పనులను పరిశీలించిన అర్ అండ్ బి అధికారులు

**రుద్రంగి, ప్రభాత వార్త:** రుద్రంగి మండల కేంద్రంలో రోడ్డు సమస్యలు పరిష్కరించేందుకు ముందుకు సాగుతున్నామని అర్ అండ్ బి ఈఈ శ్యాంసుందర్ అన్నారు. గురువారం రుద్రంగి మండల కేంద్రంలో 2 కోట్ల 50 లక్షల రూపాయల నిధులతో నాలుగు లైన్ల బిటి రోడ్డు పనులకు నిధులు మంజూరు కాగా రోడ్డు పనులను నాయకులతో కలిసి అర్ అండ్ బి ఈఈ శ్యాం సుందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....2 కోట్ల 50 లక్షల రూపాయల నిధులతో 1400 మీటర్ల పొడవుతో అంబేద్కర్ చౌరస్తా నుండి ఇందిరా చౌక్ వరకు నాలుగు లైన్ల బిటి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. రోడ్డు నిర్మాణంలో గ్రామస్థులు సహకరించాలని కోరారు. నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా బిటి రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ శాంతయ్య, కాంట్రాక్టర్లు వెంకటేశ్వర్లు, రామారావు, ప్రసాద్ రావు, నాయకులు తర్రె మనోహార్, మంచె రాజేశంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

